ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

బుధవారం 8-07-2026 పేజీలు : 16

## మంత్రి ఇచ్చిన ఇళ్ల స్థలానికే ఎసరు..

కబ్జాదారుల చేతిలో బాధితురాలి భూమి !

13 పేజీలో...

## తెలంగాణలో చంపి

మహారాష్ట్రలో పాతిపెట్టి

**భర్తను చంపిన కసాయి భార్య**

**మియాపూర్‌లో బైటపడ్డ**

# షాకింగ్ ఘటన



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు అసలు ఉన్నాయా .. అన్న అనుమానం కల్గుతుంది. ముఖ్యంగా భార్యభర్తలకు చెందిన ఘటనలు సమాజంలో అసలు వివాహ వ్యవస్థను ప్రశ్నార్థకంగా మార్చేశాయి. కొంత మంది భార్యభర్తలు దారుణాలకు పాల్పడిన మొత్తంగా పెళ్లి అంటేనే యువతీ, యువకులు జడుసుకుని పారిపోతున్నారు. కొన్ని చోట్ల భార్యలు తమ భర్తల్ని చంపుతుంటే, మరికొన్ని చోట్ల భార్తలు తమ భార్యల్ని సుపారీలు ఇచ్చి మరీ చంపిస్తున్నారు. హత్యలకు రకరకాల ప్లాన్ లు వేస్తున్నారు.

17 పేజీలో...

# బాలమృతం కొత్త ప్లాంట్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- నాచారం తెలంగాణ ఫుడ్స్‌లో ఆధునిక ప్లాంట్ ప్రారంభం
- గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం
- 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పం
- రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం

కుత్బుల్లాపూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర): నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ సంస్థలో ఏర్పాటు చేసిన నూతన బాలామృతం ఉత్పత్తి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం బాలామృతం తయారీ, ప్యాకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ఈ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు.

14 పేజీలో...

## చోరీ బైక్‌లతో చక్కర్లు...

- వరుస వాహన చోరీల నిందితుడు అరెస్ట్
- బాచుపల్లి పోలీసుల వలలో 25 ఏళ్ల యువకుడు
- రెండు చోరీ ద్విచక్ర వాహనాల స్వాధీనం
- బాచుపల్లి, దుండిగల్‌లోనూ పాత కేసులు
- కోర్టులో హాజరుపర్చి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు



12 పేజీలో...

## రూ.10.20 కోట్లతో దూలపల్లి - జీడిమెట్ల రహదారి అభివృద్ధికి శ్రీకారం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా శంకుస్థాపన
- ప్రజల విజ్ఞప్తితో నిధుల కోసం నిరంతర కృషి ఫలితం
- రెండు కిలోమీటర్ల రహదారి ఆధునికీకరణతో వేలాది మందికి ఊరట
- నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీశైలం గౌడ్
- పారిశ్రామిక సంస్థల ప్రతినిధుల ఘన సన్మానం

11 పేజీలో...

కుత్బుల్లాపూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం దూలపల్లి గ్రామం నుంచి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే సుమారు రెండు కిలోమీటర్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. నాలుగు నెలల క్రితం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పూర్తిగా దెబ్బతిన్న ఈ రహదారిని శ్రీశైలం గౌడ్ స్వయంగా పరిశీలించారు.

# విద్యుదాఘాతంలో గేదెలు మృతి



వాజేడు,జూలై 7(విజన్ ఆంధ్ర): వాజేడు మండలం,చింతూరు గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడి ఏడు గేదెలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. చెరుకూరు గ్రామానికి చెందిన పీర్ల బంగారి, ఎట్టి కళ్యాణ్, అల్లి లక్ష్మయ్య, వాసం పాపారావు అను రైతుల గేదెలు రోజులాగే మేతకు వెళ్లిన సమయంలో చింతూరు పొలాల్లోని విద్యుత్ తీగలు తెగిపడి వాటికి తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. మంగళవారం ఉదయం వాటిని గమనించిన చింతూరు గ్రామస్తులు విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో విద్యుత్ నిలిపివేశారు. ఒక్కో గేద విలువ సుమారు 60 వేలు ఉంటుందని, ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు

నష్టపరిహారం అందేలా చేస్తాం..

అర్షద్ అహ్మద్, ఏఈ వాజేడు

చింతూరు గ్రామంలో ఏడు గేదెలు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన విషయంలో "విజన్ ఆంధ్ర" చరవాణిలో వాజేడు ఏఈ అర్షద్ అహ్మద్ ను వివరణ కోరగా.. మృతి చెందిన గేదెలకు మార్గదర్శకాల ప్రకారం రైతులకు నష్టపరిహారం అందేలా చేస్తామన్నారు

# ఉత్తమ సహకార సేవలలో ఎడ్ల సతీష్‌కు అవార్డు

## సహకార వారోత్సవాల్లో కలెక్టర్ ప్రశంస



కాటారం డివిజన్ ప్రతినిధి, జూలై 7 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఉత్తమ సేవలు అందించినందుకు బెస్ట్ సీఈఓ గా కాటారం మండలం గారేపల్లి పిఏసిఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సి ఈ ఓ) ఎడ్ల సతీష్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రశంసించారు. సహకార వారోత్సవాల సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో సహకార సంఘాలలో ఉత్తమ సేవలు అందించిన సంఘాలకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ అవార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా గారేపల్లి పిఏసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్ పనితీరుకు బెస్ట్ సీఈఓ గా ప్రకటించి అవార్డు, ప్రశంస పత్రాన్ని అందజేశారు. రైతులకు రుణాలు అందజేత, వసూళ్ల ప్రగతి, రైతాంగానికి అందుబాటులో యూరియా ఎరువులు పంపిణీ, వరి కొనుగోలు కేంద్రాల సమర్థ నిర్వహణ, పారదర్శక పనితీరు, కంప్యూటరీకరణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని గారేపల్లి పిఏసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్ కు అవార్డును ప్రకటించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ సమక్షంలో కలెక్టర్ రాహుల్ శర్మ సిఈఓ సతీష్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గారెపల్లి పిఏసిఎస్ సీఈవో ఎడ్ల సతీష్ మాట్లాడుతూ తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డు రావడంలో తన ఒక్కడిదే కృషి, పట్టుదల కాదని, గారేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ కుమార్, పాలకవర్గం సభ్యులు, సొసైటీ సిబ్బందితోపాటు రైతుల సహకారం ఎంతగానో ఉందని తెలిపారు. తన అవార్డును వారికే అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఎడ్ల సతీష్ కు అవార్డు రావడం పట్ల పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, పలువురు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ప్రత్యేక పూజలు



మల్యాల, జూలై 07 (విజన్ ఆంధ్ర):జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న ఆర్పీ పట్నాయక్ దంపతులకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ ముఖ్య అర్చకులు లక్ష్మణ చారి వారికి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి, స్వామివారి వేద ఆశీర్వచనం అందించారు.

?ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ.. కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకోవడం తనకు ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆ ఆంజనేయస్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

?ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోసానిపల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణ బిల్లులు విడుదల చేయాలని కాంట్రాక్టర్ విజ్ఞప్తి



చౌటకూర్ జూలై 07 (విజన్ ఆంధ్ర ):- మండలం పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు దాదాపు స్లాబ్ దశ వరకు పూర్తయినప్పటికీ, ఇప్పటి వరకు నిర్మాణ బిల్లులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.భవన నిర్మాణ పనులను కొనసాగించేందుకు బయట నుంచి అప్పులు చేసి సుమారు రూ.20 లక్షల వరకు ఖర్చు చేసినట్లు కాంట్రాక్టర్ పేర్కొన్నారు. పలుమార్లు గ్రామ సర్పంచ్‌ను కలిసి బిల్లుల విషయమై అడిగితే, "త్వరలో వస్తాయి", "బిల్లులు పంపించాం" అనే సమాధానమే ఇస్తున్నారని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పులు పెరిగి తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నామని, నిర్మాణ పనులు కూడా ఇబ్బందికరంగా మారాయని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు ఫోన్ ద్వారా కూడా సర్పంచ్‌ను సంప్రదించినప్పటికీ, హామీలు తప్ప బిల్లులు మాత్రం విడుదల కాలేదని ఆరోపించారు.అధికారులు స్పందించి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కాంట్రాక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మంజీరా నీరు వృథాగా ప్రవహిస్తున్నా కన్నెత్తి చూడని అధికారులు.

## పోసానిపల్లెలో తాగునీటికి ప్రజల అవస్థలు

## - గ్రామంలో తాగునీటి కొరత

## - వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తుల డిమాండ్



చౌటకూర్, జూలై 07 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండలంలోని పోసానిపల్లె గ్రామ సమీపంలో మంజీరా నది సమృద్ధిగా ప్రవహిస్తున్నప్పటికీ, గ్రామ ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు మంజీరా జలాలు వృథాగా ప్రవహిస్తుండగా, మరోవైపు అదే నది ఒడ్డున ఉన్న గ్రామ ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొనడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.గ్రామానికి తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు రోజూ దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలం ముగిసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. తాగునీటి కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొనడంతో నిత్యజీవనం అస్తవ్యస్తంగా మారిందని వాపోతున్నారు.గ్రామ సమీపంలోనే మంజీరా నది ఉండి కూడా ఆ నీటిని గ్రామ అవసరాలకు వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని స్థానికులు విమర్శిస్తున్నారు. తాగునీటి సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. ప్రజలకు అత్యంత అవసరమైన తాగునీటి వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పోసానిపల్లె గ్రామంలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మంజీరా జలాలను సమర్థవంతంగా వినియోగించే విధంగా పైప్‌లైన్ ఏర్పాటు చేయడం లేదా ప్రత్యామ్నాయ శాశ్వత తాగునీటి వసతి కల్పించడం ద్వారా గ్రామ ప్రజల ఇబ్బందులకు తెరదించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు సురక్షితమైన, నిరంతర తాగునీటి సరఫరా అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## విద్యార్థులు చదువులో రాణిస్తనే ఉజ్వల భవిష్యత్తు -శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్, గణేష్

శంకర్‌పల్లి, జూలై 07 (విజన్ ఆంధ్ర ): విద్యార్థులు చదువులో రాణిస్తనే ఉజ్వల భవిష్యత్తని శంకర్‌పల్లి మున్సిపల్ ఒకటవ, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్‌లు ఆనంద్, గణేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా మంగళ వారం మున్సిపల్ పరిధి సింగాపురం టవర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్‌లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎస్సి సెల్ మండల అధ్యక్షులుగా రాగుల కృష్ణ



నంగునూరు మండలం జులై 07 విజన్ ఆంధ్ర నంగునూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులుగా రాగుల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్ణాకర్ మరియ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షయ రెడ్డి చేతుల మీదుగా రాగుల కృష్ణ కి అందించారు. అనంతరం కర్ణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల రాజ్యమేనని ప్రజలు దిమగా ఉండాలని,పార్టీకి మద్దత్తుగా దళితులని ఏకం చెయ్యాలని సూచించారు. కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే దళితులకు సరైన న్యాయం జరుగుతుంది.పార్టీ అభివృద్ధి కోసం దళిత సామజిక వాగ్రాన్ని ఏకం చేస్తానని,మరియు దళితుల సామజిక వర్గం కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను .నా మీద నమ్మకం ఉంచి మరోసారి నాకు ఈ పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కర్ణాకర్,మరియుజిల్లా అధ్యక్షురాలు ఆంక్షయ రెడ్డి,ముత్యాల యాదగిరి కి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప జిల్లా అధ్యక్షుడు రాగుల కనకయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన వామపక్ష విద్యార్థి

బైంసా :జూలై 07:విజన్ ఆంధ్ర : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన సన్నాహక సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం అనేక సమస్యలతో సతమతమవుతోందని అన్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలు, ఫీజుల తిరిగి చెల్లింపు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ఇతర సిబ్బంది పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, వసతి గృహాల్లో భోజన వ్యయాన్ని పెంచాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా విధానానికి సంబంధించిన తమ అభ్యంతరాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు.

జూలై 10న జరిగే బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో పరమేష్, దిగంబర్, మహేందర్, కిరణ్, వెంకటేష్, కైలాష్, వినయ్, సంతోష్ తదితర విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

# హుస్నాబాద్ లో కల్తీ టీ పొడి విక్రయాలు

## - దుకాణాలలో కల్తీ టీ పొడిపై తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 7: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో కల్తీ టీపొడి విక్రయాలు జరుగుతున్నాయని బీజేపీ నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్బంగా కల్తీ టీ పొడి విక్రయాలపై ఫుడ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.స్వాద్ బ్రాండ్ పేరున టీ పొడిలో జరగా మరియు ఉండలు కట్టడం మరియు బూజు పట్టినటువంటి టీపొడి అమ్ముతున్నారని అన్నారు. మంగళవారం రోజున ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరాణం షాప్ యందు తనిఖీచేయడం జరిగిందన్నారు.అలాగే తను కొనుగోలు చేసిన టీ పొడి బాక్స్ ను కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ కి అదించడం జరిగిందన్నారు. అనంతరం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్లో బహిరంగంగా ప్రతిది కల్తీ విక్రయాలు జరుగుతున్నాయని, అధికారులు నిర్లక్ష్యమే కారణమని అధికారులు సరిగా తనిఖీలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి కల్తీ టీపొడి అమ్ముతూ ప్రజల ప్రాణాలతో



చెలగాటమాడుతున్న డూప్లికేట్ కంపెనీలపై వెంటనే కల్తీ పొడి అమ్ముతున్న షాప్ లపై ఆ బ్రాండ్ కంపెనీపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కవ్వ వేణుగోపాల్ రెడ్డి అధికారులను కోరారు.

# పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మల్లెలమడుగులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## చింతకుంటలో హ్యాండ్‌బోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

## గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## పేర్కొన్న శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, జూలై 7. విజన్ ఆంధ్ర : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, మల్లెలమడుగు గ్రామ పంచాయితీలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహాలలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా పొడుపుగంటి ఉప్పలమ్మ, గాదనబోయిన ఉపేంద్ర, సామకూరి నాగమణి, ఆకుల రజిత, పడిదం నీలమ్మల నూతన గృహాల్లో ఎమ్మెల్యే గృహప్రవేశం నిర్వహించి అభినందించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ " పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలియజేశారు.

తదనంతరం చింతకుంట గ్రామంలో స్థానిక ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన హ్యాండ్‌బోర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామస్తులు తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రాధాన్య క్రమంలో కల్పిస్తూ, ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు, ఎంఈవో వీరస్వామి, హౌసింగ్ ఏఈ లు ఉదయ్ కుమార్, భరత్ కుమార్, గ్రామ సెక్రటరీ జ్యోతి రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్ బాబు, జీ చిరంజీవి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య, బూరెడ్డి వెంకటరెడ్డి, తుక్కాని మధుసూదన్ రెడ్డి, వేములపల్లి రమేష్, సర్పంచ్‌లు మచ్చా నరసింహారావు, యేనిక ఉషారాణి, తెల్లం నాగమణి, జిమ్మా ఝాన్సీ, కోర్సా కృష్ణ, కుంజా జాను, ఇర్పా కవిత, ఉప సర్పంచ్‌లు హర్ష నాయక్, కోండ్రు విజయలక్ష్మి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూము రాఘవులు, ఆవుల రవి, బారాజు సంపత్, బచ్చు వెంకటరమణ, రావులపల్లి నరసింహారావు, మట్టా వీరభద్రారెడ్డి, వేముల విజయ్, కమ్మాల వెంకన్న, మానాది వెంకన్న, సామాకూరు వెంకన్న, గొడ్ల నాగేశ్వరరావు, చంచల రాము, సింగం శ్రీధర్, వంగూరి మధు, ఉప్పు మహేష్, మురికిపూడి వెంకన్న, ఎనిక రవి బాబు, తెల్లం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరద గుప్పిట్లో రహదారి...

- రోడ్డుపై నిలిచిన వరద నీరు
- కల్వర్టు నిర్మాణం లేక ఇబ్బందులు
- దోమల బెడదతో స్థానికుల అవస్థలు
- బురద రోడ్డుపై నిల్చోని నిరసన తెలిపిన స్థానిక ప్రజలు



కారేపల్లి,జూలై 7(విజన్ ఆంధ్ర) : వరద నీరు బయటకు వెళ్లే మార్గం లేక అంతర రహదారులపై రెండు అడుగులకు పైగా నీరు నిలిచి ఉండడంతో స్థానిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. దీనికి నిరసనగా మంగళవారం స్థానిక కుటుంబాలు పేరుకుపోయిన నీటి బురదలో నిల్చొని తమ నిరసనను వ్యక్తం చేశారు.సంబంధిత కాంట్రాక్టర్ చర్య తీసుకునేలా జిల్లా అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గిద్దవారిగూడెం గ్రామపంచాయతీ నుండి బజ్జ తండా వరకు సుమారు ఒక కిలోమీటరు వరకు 82 లక్షల వ్యయంతో లింకు రహదారి నిర్మాణం ఇటీవల చేపట్టారు.గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వాస్తవానికి రహదారి మార్గంలో గతంలో ఉన్న కల్వర్టుల నిర్మాణం చేపట్టడంతో పాటు,వరద నీరు వెళ్లే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలి.అయితే సదరు కాంట్రాక్టర్ రహదారి పనులు ప్రారంభించి కంకర వేయడంతో అసలు సమస్య ప్రారంభమైంది.ఇటు పంచాయతీ పట్టించుకోకపోవడం అటు కాంట్రాక్టర్ కల్వర్టు నిర్మాణం చేపట్టకపోవడంతో పలు కుటుంబాలకు ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు నిర్దేశించిన ప్రణాళిక కనుగుణంగా చేయాల్సిన పనులు నిర్వర్తించకపోవడం ఈ పరిస్థితికి దారితీసింది.ఇప్పుడు ప్రధానంగా పాత కల్వర్టు ను మరమ్మత్తు చేయడంతో పాటు దిగువ ప్రాంతాలకు వరద నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలనీ స్థానికులు కోరుతున్నారు.



## మానవత్వం చాటిన గ్రౌండ్ వాకర్స్.. ఆటో డ్రైవర్ కుటుంబానికి అండ

బెల్లంపల్లి, జులై 7 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి పట్టణం లో అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఏఎంసీ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్ కాటం రవికుమార్--స్రవంతి కుటుంబానికి గ్రౌండ్ వాకర్స్ మత్తమారి జగన్ ఆధ్వర్యంలో రూ. 17,700 ఆర్థిక సాయం అందజేశారు.

ఆస్పత్రి ఖర్చులకు తోడ్పాటుగా సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి ఈ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మత్తమారి జగన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. చిన్నచిన్న విరాళాలతో కూడిన సహాయం కూడా బాధిత కుటుంబానికి ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా నిరుపేదలు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నవారికి గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు

## దౌల్తాబాద్ లో టీయుడబ్ల్యూజే జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



విజన్ ఆంధ్ర హత్నూర : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలో టీయుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా మహాసభ వాల్ పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు, ఇళ్ల స్థలాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జర్నలిస్ట్ సంఘం నాయకులు, గుండ్లమాచనూర్ సర్పంచ్ శ్రీహరి డిమాండ్ చేశారు.ఈనెల జులై 9న సంగారెడ్డి పట్టణంలోని ఎన్జీవో భవన్లో నిర్వహించనున్న జిల్లా మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు అందరూ తరలివచ్చి దిగ్విజయం చేయాలని టీయుడబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షులు రావుల కోరి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండలం జర్నలిస్టుల సంఘం సభ్యులు వనరి గారి వీరేశం, తలారి యాదగిరి, బక్క రవి, అంసానిపల్లి వేణు గౌడ్, కొమురగొల్ల నాగేష్ కుర్మా,దస్తగిరి, శ్రీధర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై కంది విత్తనాల పంపిణీ...

కుకునూరుపల్లి, జులై 07,విజన్ ఆంధ్ర : మంగళవారం మండల కేంద్రంలో వంద శాతం రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న కందుల విత్తనాలను కొండపాక మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలువురు రైతులకు కంది విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి గోవింద రాజు, స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, పాక్స్ డైరెక్టర్ నర్సింహా చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని అపవిత్రం చేస్తున్న దుద్దిళ్ల దంపతులు...

**- పుష్కరాల కిట్టు ఎలా పంచుతారో జవాబు చెప్పాలే- సుప్రీంకోర్టు తీర్పు సాకుతో అవినీతికి పాల్పడుతోండ్లు- కాళేశ్వరానికి మచ్చపడితే భావితరాల భవిష్యత్ కరాబే- ప్రజలు చైతన్యవంతులై గళం విప్పే వరకు అవినీతి ఆపరు - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

భూపాలపల్లి జిల్లా జులై 07 (విజన్ ఆంధ్ర ) దేవుళ్లను పూజించే సామాజిక వర్గంలో జన్మించిన దుద్దిళ్ల దంపతులు దక్షణకాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని అపవిత్రం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ భీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జరిగిన ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు చీరలు పంపిణీ చేశారని, అవి 2025 పుష్కరాలకు సంబంధించినవని, అవి ఇక్కడ ఎలా పంచారని ఆయన ప్రశ్నించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాన్ని పూర్తిగా అవినీతిమయం చేసిన శైలజా రామయ్యర్ ఈ సమాజానికి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన భర్త రాజకీయంలో వారి అవసరాల కోసం కాళేశ్వర ఆలయాన్ని వదిలిపెట్టడం లేదని ఇప్పటికే చెప్పామని ఆయన గుర్తు చేశారు. శైలజా రామయ్యర్ వారితో పాటు వారి కుటుంబం ఎక్కడపడితే అక్కడ దోచుకుతింటాండ్లని వట్టిగనే చెప్తలేమని, ధన్వాడలో స్వయంగా శైలజారామయ్యార్ భర్త ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు చీరలు పంపిణీ చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని మీడియా ముందు చూపించారు. 2025 పుష్కరాల్లో ఆలయం నుంచి డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసిన చీరలు, ప్రసాదం 50వేలు, వచ్చే పుష్కరాల్లో లక్ష కిట్లను పక్కకు పెట్టి వచ్చే ఎన్నికలకు వాడుకునే ఆలోచన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దొంగతనంగా తీసుకువచ్చిన చీరలు అందించి ఎల్లమ్మ గుడిని కూడా అపవిత్రం చేసిండ్లని ఆయన వాపోయారు. తాము ఆలయానికి సంబంధించిన డబ్బులతో ఏమేమి ఖర్చు చేశారని ఇన్ఫఫర్మేషన్ యాక్ట్లో తానే స్వయంగా అడిగితే సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ఏమీ చెప్పవద్దని సమాధానం ఇచ్చారని అన్నారు. అయితే ఆలయానికి సంబంధించిన భూములు,డబ్బులు, నగలు, బంగారంలాంటి వివరాలు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందే కానీ ఖర్చులను చెప్పవద్దని ఎక్కడా లేదని ఆయన వివరించారు. సుప్రీంకోర్టు తీర్పును అడ్డుపెట్టుకుని దుద్దిళ్ల కుటుంబం అవినీతి బయటపడకుండా ప్రతి పండుగకు కోట్లు దోచుకుంటున్నారని ఆయన అన్నారు.మంథని మట్టిలో పుట్టిన బిడ్డగా ఈ ప్రాంతంను ముద్దాడిన బిడ్డగా ఆలయం అపవిత్రమైతే యావత్తు తెలంగాణకు మచ్చ వచ్చినట్లేనని భయంతో స్పందిస్తున్నట్లు చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి కాళేశ్వరం పేరుతో వివిధ ప్రాంతాల నుంచి టూరిస్టులు వస్తూ వెళ్తంటే వ్యాపారులకు మేలు జరుగతది అనే ఆలోచనతో తాను అవినీతిని ప్రశ్నిస్తున్నానని అన్నారు. పుష్కరాలకు సంబంధించిన చీరల సంచులు బయటకు ఎలా వచ్చాయో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధరు ఎందుకు ఇచ్చారో శైలజారామయ్యార్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పుష్కరాలకు ఇతర ప్రాంతాల నుంచి లక్షలు వెచ్చించి యూపీ నుంచి గంగాహారతి ఇచ్చేందుకు పురోహితులను పిలిపించారని, ఇక్కడ పురోహితులు లేరా అన్ని ఆయన ప్రశ్నించారు. మంత్రపురిగా పేరుగాంచిన మంథనిలో వేదపండితులను వదిలి వేరే ప్రాంతం నుంచి తీసుకురావడం కమీషన్ల కోసమేనని ఆయన విమర్శించారు. ఇక్కడి పురోహితలు, వేదపండితులకు గంగాహారతి రాదా మంత్రాలు రావా అంత నైపుణ్యత లేదా అని మంథని ఎమ్మెల్యేను నిలదీయాలన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చి గళం ఎప్పటి వరకు విప్పరో అప్పటి వరకు అవినీతి ఇలాగే కొనసాగుతుందన్నారు. కాళేశ్వర ఆలయానికి మచ్చపడితే బావితరాలకు భవిష్యత్ కరాబు అయితదని ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉందని, పుష్కరాలు సమీపిస్తున్న క్రమంలో అద్భుతంగా ఉన్న ఆలయాన్ని కూల్చివేస్తామంటున్నాడని, ముఖ్యమంత్రి పైసలు లేవని చెబుతున్నాడని ఇందులో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు ఇస్తామనే సంకల్పంతో దుద్దిళ్ల కుటుంబం ఎక్కడ పడితే అక్కడ దోపిడికి పాల్పడుతున్నారని, ఎక్కడ దోపిడి చేసినా ఫర్వాలేదు కానీ పవిత్రమైన ఆలయాన్ని అపవిత్రం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. త్రివేణి సంగమంగా దక్షణకాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో జరుగుతున్న అవినీతిని ఆపడం అందరి బాధ్యతగా గుర్తించాలని, దుద్దిళ్ల శ్రీధర్, ఆయన బార్య టూరిస్టులని, ఈ ప్రాంతలో వారికి ఎవరితో సంబంధం లేదని, ఎన్నికల సమయంలో వచ్చి ప్రజలను మోసం చేసి గెలిచి పోతున్నారే కానీ ఈ ప్రాంతంపై ఇక్కడ ప్రజలపై ఎలాంటి ప్రేమ, తపన లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు గొప్పగా ఆలోచన చేయాలని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో జరుగుతన్న అవినీతిపై ప్రశ్నించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం జనార్ధన్,లింగంపల్లి శ్రీనివాసరావు, జోడు శ్రీనివాస్, మార్క రాము గౌడ్, కుంభం రాఘువ రెడ్డి, గోనె శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు, ఆన్కరి ప్రకాష్,కేదారి గీతా, మోతె రాజు, బొంతల సతీష్, కట్ల పూర్ణ చందర్, వాసాల స్వప్న, జ్యోతుల మంజుల వెంకన్న, రత్నం సుమంజలి అవినాష్, తిరుతమ్మ, పంతకానీ సడవళి, హరీష్ రెడ్డి,లక్ష్మీ చౌదరి, ధర్మమ్ సింగ్, ప్రభాకర్,రమణ ,అనిల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అలీం, కిరణ్, జైపాల్, రాజేందర్, గురిజాల శ్రీనివాస్, జక్కం రవి, బద్దీ సమ్మయ్య, పిల్లి వేణు, శేఖర్, కాటం రాజేష్, అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఓటు హక్కు కోల్పోకుండా గడువులోగా నమోదు ఫారాలు అందజేయాలి



**- కమిషనర్ యాదగిరి**

చేవెళ్ల, జూలై 07 (విజన్ ఆంధ్ర) : ప్రతి అర్హ ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన నమోదు ఫారాలను ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి కోరారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ప్రత్యేక నమోదు ఫారాలను పూర్తిగా నింపి ఈ నెల 15వ తేదీలోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించాలన్నారు. ఫారాల పూరణ, సమర్పణకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చివరి వరకు వేచి చూడకుండా అర్హులైన ప్రతి ఓటరు తమ నమోదు ఫారాలను గడువులోగా అందజేసి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి విజ్ఞప్తి చేశారు.

## బైర్యాన్ పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సర్పంచ్ గుండె గాళ్ళ అంజయ్య

విజన్ ఆంధ్ర కేశంపేట 08 కేశంపేట మండల పరిధిలోని బైర్యాన్ పల్లి గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ డిప్యూటీ సర్పంచ్ గుండె గళ్ళ అంజయ్య మాట్లాడుతూ అవధునిక భారతదేశంలో అనగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం చారిత్రాత్మక విజయాన్ని సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ గుండెగాల్ల అంజయ్య. గుండె గళ్ళ నరసింహ. వార్డు మెంబర్ యాదగిరి ద్రోణాచారి విష్ణు గుండె గళ్ళ వెంకటేష్ శివ రాజు విష్ణువర్ధన్ అంజయ్య పాల్గొన్నారు.



# బంజారా సంస్కృతి వైభవానికి ప్రతీకగా సీత్ల పండుగ

**- టేకులపల్లి మండలం ముత్యాలపాడు ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీలో సంప్రదాయ వేడుకలు ఘనంగా నిర్వహణ - చిన్నారి లిఖిత శ్రీ పాల్గొనడంతో ప్రత్యేక ఆకర్షణ**

**- బంజారా ఆచారాలను భావితరాలకు పరిచయం చేస్తున్న పెద్దలు**

టేకులపల్లి, జూలై 07(విజన్ ఆంధ్ర) టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ పరిధిలో బంజారా సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో సీత్ల పండుగను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బంజారా వస్త్రధారణలో ప్రత్యేక పూజల్లో పాల్గొని తమ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు.వేడుకల్లో చిన్నారి లిఖిత శ్రీ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటూ బంజారా సంప్రదాయాలను ఆచరిస్తూ కనిపించిన ఆమె అందరి ప్రశంసలు అందుకుంది. పండుగ సందర్భంగా గ్రామస్తులు దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో సుఖశాంతులు, ప్రజల ఆరోగ్యం, పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. పెద్దలు చిన్నతరానికి బంజారా సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను వివరించి వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.



# మున్సిపల్ లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరం

**- వార్డుల్లో పర్యటించిన వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు**

గజ్వేల్, 07 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు 13, 20వ వార్డులలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ, పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, మరియు ఓట్ల తొలగింపు ప్రక్రియను వారు నిశితంగా గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకునేలా వార్డుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వయస్సు, తండ్రి/భర్త పేరు లేదా ఫోటోలలో తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చన్నారు. మరణించిన వారి మరియు శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జాబితా నుండి తొలగించాలని స్పష్టం చేశారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ ఈ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల్లోకి వచ్చే బూత్ స్థాయి అధికారులకు ప్రజలు సహకరించి, తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఫిర్యాదులు లేదా సందేహాలు ఉన్నా మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల జాబితా సవరణలో ప్రజలకు అండగా బిఆర్ఎస్ కార్యకర్తలు

## - సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ రావు

గజ్వేల్, 07 జూలై 2026 (విజన్ ఆంధ్ర) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పర్యవేక్షణలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా సేవలందిస్తున్నాయని గజ్వేల్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుల ఆదేశాలు, సూచనల మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పార్టీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆయన



పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కార్ నర్సింగ రావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణ, తొలగింపుల ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసేందుకు మా పార్టీ కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉంటున్నారన్నారు. ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లను ప్రభుత్వ బూత్ లెవెల్ అధికారులతో అనుసంధానం చేశామన్నారు. ఓటర్లకు ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలను బిఎల్ఏలు, బిఎల్ఓలతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారన్నారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పుల కోసం అవసరమైన ఎస్ఐఆర్ పత్రాలను నింపడంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఓటర్లకు దగ్గరుండి సహాయం అందిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శ్రేణులు కష్టపడుతున్నారాని, ప్రజలకు సేవ చేయడంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఈ సవరణ ప్రక్రియను గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షులు నవాజ్, వార్డుల ఇన్చార్జులు, బిఎల్ఏలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూరు మండలంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**- మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్ మాదిగ**

చౌటకూరు, జూలై 07 (విజన్ ఆంధ్ర):- సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలోని చౌటకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ (ఎం.ఆర్.పి.ఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం సాగించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో మందకృష్ణ మాదిగ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల హక్కుల కోసమే ప్రారంభమైనప్పటికీ, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కూడా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ, పెన్షన్ పథకాలు, రేషన్ బియ్యం పెంపు, ఎస్సీ--ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, మహిళల రక్షణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు వంటి అంశాలపై ఉద్యమం పోరాడిందని గుర్తుచేశారు. విద్యార్థులు విద్య, విజ్ఞానంపై దృష్టి సారించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఎస్సీ వర్గీకరణ ఫలాలను సమర్థంగా వినియోగించుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాసపాగ ఇమ్మయ్య, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏన్కూరు, జూలై 7(విజన్ ఆంధ్ర): ఏన్కూరు మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ 132వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏన్కూర్ లోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరేష్ మాదిగ మాట్లాడుతూ దేశ చరిత్రలో సుదీర్ఘకాలంగా 32 సంవత్సరాలు సాగిన ఉద్యమం ఏదైనా ఉంది అంటే అది ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని గుర్తు చేశారు. ఈ సుదీర్ఘ ఉద్యమాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగని పద్మశ్రీ తో సత్కరించిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికీ అందాలంటే గ్రామాల్లోని యువత మంచిగా చదువుకోవాలన్నారు. కొంతమంది విద్యార్థులు చదువు మధ్యలో ఆపేస్తున్నారని వారికి అవగాహన కల్పించే బాధ్యత ప్రస్తుతం ఉన్న ఉద్యోగులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు గుడ్ల వెంకటేశ్వరరావు, మంకెన కృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెర్రిపోతుల సుందర్ రావు మాదిగ, పిల్లలమరి రాంబాబు మాదిగ, పూర్ణకంటి నాగరాజు మాదిగ, భాగం కృష్ణ మాదిగ, భాగం రవి మాదిగ, మారేశ్వర రావు మాదిగ, నరేందర్ మాదిగ, రాజ్ కుమార్ మాదిగ, రాకేష్, శ్రీను, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి దూరంగా తాడిచెర్ల డేంజర్ జోన్..!



**- డెంజర్ జోన్ సాకుతో హరించుకుపోతున్న కనీస వసతులు..**

**- సీసీ రోడ్లు, డ్రైనేజీలు**

మల్హార్, జులై 07 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టీజీ జెన్కో ఓసిపి బ్లాక్ వన్ కు కేవలం 500 మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న పెద్ద తాడిచెర్ల గ్రామం దశాబ్ద కాలంగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. ఓసిపి మైనింగ్ లో బాగంగా సేకరించేందుకు ఈ గ్రామానికి ఉమ్మడి రాష్ట్రంలో ఏపి జెన్కో పేరుతో, 2022 లో టీఎస్ పేరుతో ఇండ్లకు నెంబర్లు వేసినప్పటికీ ఇప్పటివరకు ఇండ్ల సేకరణ (పరిహారం) ప్రక్రియ పూర్తి చేయలేదు. ఇండ్లు సేకరించకుండానే 2017 లోనే ఓసీపీ పనులు ప్రారంభించారని, నాటి నుండి నేటివరకు పదేళ్లు గడుస్తున్నా ఓసిపి వెదజల్లే దుమ్ము దూళీతో నరకయాతన అనుభవిస్తున్న కానీ నిర్వాసితులకు మాత్రం న్యాయం జరగలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధికి దూరం.. నరకప్రాయంగా రోడ్లు:

ఈ గ్రామాన్ని ఓసిపి ఎఫెక్టెడ్ జోన్గా భావించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్ల మంజూరు వంటి కనీస వసతులు పూర్తిగా నిలిపివేశారు. దీంతో పెద్ద తాడిచెర్ల బస్టాండ్ నుండి మన్యపువాడ చివరి వరకు ఉన్న రోడ్డు పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా తయారైంది. ఎస్సీ కాలనీ, పెద్ద తాడిచెర్ల పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు కావడం లేదని దళిత వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

261 కోట్ల నిధులున్నా కదలని ఇండ్ల సేకరణ:

ఇటీవల టీజీ జెన్కో సంస్థ ఇండ్ల సేకరణ కోసం లైన్ ఎస్టిమేషన్ కింద రూ. 261 కోట్ల నిధులను కలెక్టర్కు బదిలీ చేసినప్పటికీ, ఇప్పటికీ సేకరణ ప్రక్రియ మొదలుకాలేదు. 'డెంజర్ జోన్' పేరుతో ఒకపక్క ఓసిపి ప్రాజెక్ట్ ముప్పు, బ్లాస్టింగ్ వల్ల కూలుతున్న గృహాలు, మరోపక్క దుమ్ము దూలితో నరకయాతన అనుభవిస్తున్నామని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ఇండ్ల సేకరణ పూర్తి చేసి, తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పెద్ద తాడిచెర్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హుస్నాబాద్ ప్రాంతంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా?

**- పెట్రేగిపోతున్న పోతున్న ఇసుక దందా ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు**

**- ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి అక్రమ ఇసుకదారులపై చర్యలు తీసుకోవాలి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 6: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో అక్రమ ఇసుక, అక్రమముగా జోరుగా ఇసుక రవాణా జరుగుతుంది. ఇసుక రవాణాచేస్తూ ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక రవాణా చేసే సమయంలో ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు, చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అక్రమ ఇసుకను అధికారులు అడ్డుకోకపోవడంతో ఇసుక వ్యాపారం ఈ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా చెలరేగి పోతుంది. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతంలో అక్రమ ఇసుకదారులు గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో హుస్నాబాద్ కోహెడ అక్కన్నపేట ప్రాంతాల్లో జోరుగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఒక్కో ట్రిప్పుకు ఐదు వేల నుండి ఆరు వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇసుక కొరకు చట్టబద్ధంగా తరలించడానికి అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలి. దీనికోసం ఇసుక బుకింగ్ రిజిస్ట్రేషన్ చేసుకుని అనుమతులు తీసుకోవాలి. రవాణా చేసే వాహనానికి అన్ని అనుమతులు సరైన పత్రాలు ఉండాలి. నిర్ణీత సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇసుక తరలించాలని నిబంధనలు ఉన్న అవేమి అక్రమ ఇసుకదారులు పట్టించుకోవడం లేదు. ఇష్టారాజ్యంగా వాగుల్లో ఇసుకను తవ్వడంతో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడగండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రి 12 గంటల తర్వాత నుండి మొదలు పెడితే ఉదయం వరకు అక్రమ ఇసుక తరలిస్తూ అక్రమంగా డంపు చేస్తున్నారని ఆరోపణ ఉన్నప్పటికీ



అధికారులు మాత్రం తెలిసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో కూడా హుస్నాబాద్ ప్రాంతంలో అక్రమ ఇసుక రాత్రి సమయంలో తరలిస్తూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పుడప్పుడు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు పెడుతున్నప్పటికీ, అక్రమ ఇసుక రవాణా మాత్రం ఆగడం లేదు. అక్రమంగా ఇసుక తరలించే సమయంలో తరచు ప్రమాదాలు జరుగుతున్న అక్రమ ఇసుకదారులపై చర్యలు తీసుకోవడం లేదు, అక్రమ ఇసుకను మాత్రం అరికట్టలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వదిలేసి అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తరచు ప్రమాదాలకు కారణం అవుతున్న వారిపై, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమ ఇసుక దారులను అరికట్టాలని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుకదారులపై చర్యలు తీసుకోవాలసిన అవసరం, ఎంతైనా ఉంది.

### ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్నామని చెబుతూ అక్రమముగా ఇసుక రవాణా

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక రవాణా అనుమతి ఇవ్వడంతో వారి పేర్లపై ఇసుక తరలిస్తామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి టోకెన్లు తీసుకుంటూ వారి పేర్లపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ అధికారులకు తెలిసిన తెలియనట్టు ఏమి పట్టనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని వారికి మద్దతిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో అక్రమ ఇసుక దారుల ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక వాహనాలను అనుమతి ఎప్పుడు ఉంది ఎన్ని ట్రిప్పులు ఇస్తున్నారు అనేది ప్రత్యేకంగా విచారణ చేసి అక్రమ ఇసుక దారులపై చర్యలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉన్నది.



# దుబ్బాకకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు

**- రూ.200 కోట్ల నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు దౌల్తాబాద్ కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు**

దౌల్తాబాద్, జూలై 7(విజన్ ఆంధ్ర): దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక ముందడుగుగా తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేసి, దాని నిర్మాణం కోసం రూ.200 కోట్ల నిధులు విడుదల చేయడం రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క,జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి మండల నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, దుబ్బాక నియోజకవర్గ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ విద్యాసంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, పోటీ పరీక్షలకు తగిన శిక్షణ అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ నిర్ణయం దుబ్బాక నియోజకవర్గ విద్యా అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తుందని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ఆధునిక విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా సామాన్య కుటుంబాల పిల్లలకు కూడా ఉత్తమ విద్యను అందించాలనే సంకల్పంతో పనిచేస్తోందని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన చేసిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థను మంజూరు చేయడం హర్షణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి, తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలూ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కర్నాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి

## 117 దరఖాస్తుల పరిశీలన.. అర్హుల జాబితా త్వరలో ఈడీకి పంపింపు



మర్పల్లి జూలై 7 (విజన్ ఆంధ్ర): అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు మంజూరు అవుతాయని వాటిని సద్వినిగం చేసుకొని ఆర్థికంగా నిల తొక్కుకోవాలని ఎంపీడీవో శాంతమ్మ పేర్కొన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం అందిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు నిర్వహించారు. మొత్తం 117 దరఖాస్తులు అందగా, దరఖాస్తుదారులకు ముందస్తుగా సమాచారం అందించి, లబ్ధిదారుల సమక్షంలో సంబంధిత బ్యాంకుల మేనేజర్లచే స్క్రూటినీ ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐ మర్పల్లి, ఎస్‌బీఐ పట్లూర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌తో పాటు మండలంలోని ఇతర బ్యాంకుల మేనేజర్లు పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. మొత్తం 49 మంది లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరయ్యారు. హాజరు కాలేని దరఖాస్తుదారుల వివరాలను కూడా సంబంధిత రికార్డుల ఆధారంగా పరిశీలించారు.స్క్రూటినీ అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేసి, తదుపరి చర్యల కోసం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి పంపనున్నట్లు ఎంపీడీవో శాంతమ్మ తెలిపారు. అర్హుల జాబితాను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో , ఎంపీఓ శ్రీనివాస్, ఎస్‌బీఐ మర్పల్లి, ఎస్‌బీఐ పట్లూర్, యూనియన్ బ్యాంక్ మర్పల్లి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిరిపురం, కొంశెట్టిపల్లి శాఖల మేనేజర్లు, ఏపీఎం సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ ప్రతినిధి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ బీసా కవిత కరుణాకర్ రెడ్డి

విజన్ ఆంధ్ర కేశంపేట 08 మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బాగరి సావిత్రి కేశవులు దంపతులకు కుమార్తె వివాహం జూలై 8 జరగనున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందించారు. చీర తోపాటు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహానికి నాకు తోచిన సహాయం అందించడమే ఎంతో ఆనందమని అన్నారు. మాజీ ఎంపిటిసి రంగయ్య మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య పోగుల నరసింహ నరేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి గుత్తి శేఖర్ నిరంజన్ శ్రీనివాసరెడ్డి రామిరెడ్డి మురళీధర్ గౌడ్ పాండు మల్లయ్య రామచంద్రయ్యలు పాల్గొన్నారు.



### వ్యవసాయ శాఖ కార్యాలయంలో

# మండల డీలర్లకు అవగాహన సదస్సు

వెంకటాపురం జూలై 07 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మండల డీలర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున ఏడు రకాల సన్న వరి విత్తనాలు కొనుగోలు వివరాల నమోదుపై మండలంలోని డీలర్లకు మండల వ్యవసాయ అధికారి నవీన్ అధ్యక్షతన అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎన్ నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు వ్యవసాయ శాఖ సూచించిన ఏడు సన్న వారి రకాలకు సంబంధించిన అమ్మకాలు జరిపిన రైతు వారి బిల్లుల యొక్క పూర్తి వివరాలను విత్తన కంపెనీకి సంబంధించిన పూర్తి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయవలసిందిగా సూచించారు. ప్రతి రైతు కూడా బాధ్యతగా భావించి తాను వరి విత్తనాలు కొనుగోలు చేసిన షాపులో పట్టా పాస్ బుక్, ఆధార్ నెంబరు, ఫోన్ నెంబరు వివరాలు అందజేయవలసిందిగా తెలిపారు.ఏ రైతులయితే పై వివరాలు అందిస్తారో వారికి మాత్రమే రాబోయే సీజన్ లో సన్న వరి ధాన్యానికి బోనస్ లభించే అవకాశం ఉందని కావున రైతులు గమనించాలని కోరారు.

మండల డీలర్లు, రైతులు, మండల ఏఈఓలు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ విజయానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

చౌటకూర్ జూలై 07 (విజన్ ఆంధ్ర ):- భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని అందోల్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రమేష్ బాబు పిలుపునిచ్చారు. ఎలాంటి తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.మంగళవారం సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు పాల్గొన్న అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చౌటకూర్ తహసీల్దార్ నామాల కిష్టయ్య, ఎంపీడీవో శంకర్‌తో కలిసి ఆర్డీవో రమేష్ బాబు ఎస్ఐఆర్ కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇప్పటివరకు 94 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ముఖ్యంగా చౌటకూర్ మండలంలోని



గ్రామాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తుండటంతో ఓటరు సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు.జూలై 24లోపు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరించిన ఫారాల సేకరణ, కంప్యూటర్లలో డేటా నమోదు (డిజిటైజేషన్) ప్రక్రియలను వంద శాతం పూర్తి చేయడానికి ఎన్నికల శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, బీఎల్ఓలతో కలిసి ఇంటింటి సర్వేలో పాల్గొని 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నుంచి వచ్చే సానుకూల సూచనలు, సలహాలను ఎన్నికల అధికారులు స్వాగతిస్తారని ఆర్డీవో రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, ఈఆర్‌వోలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, సచివాలయాల ఈఓలు, అలాగే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీల మండల స్థాయి నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నుండి ప్రశంస పత్రం అందుకున్న తెలంగాణ ఉద్యమకారుడు ఎస్ శివ ప్రకాష్



శంకర్‌పల్లి; జూలై 07 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ కాచం సత్యనారాయణ చేతులమీదుగా తెలంగాణ ఉద్యమకారుడు ఎస్ శివ ప్రకాష్ కి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడుగా నన్ను గుర్తించి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వారు ప్రశంసా పత్రం అందజేసినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు రాకేష్, సాయినాథ్ రాజ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకారసంఘం అధ్యక్షుడిగా చింత గోపాల్ ఎన్నిక



సదాశివపేట : విజన్ ఆంధ్ర : సదాశివపేట సహకార సంఘం అధ్యక్షునిగా చింత గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం చేనేత సహకార సంఘం లో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి పోమో సింగ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా చింత గోపాల్ ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చింత ఆనంద్ కుమార్. ప్రధాన కార్యదర్శిగా చిల్లవరి వెంకటేశం. ట్రెజరర్ గా వెంకటాపురం నాగేష్. సభ్యులుగా గోనే శంకర్. గడీల ప్రభాకర్. మునిపల్లి రమేష్. చిలువరి రచన. కర్నాటి రుకుంబాయ్ లు ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఎన్నికైన చింత గోపాల్ ను ఎన్నికల అధికారి శాలువా పూలదండతో సన్మానించి ఎన్నిక ధ్రువపత్రాన్ని అందజేశారు. చేనేత సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని. ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. మరోసారీ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న పెద్దలకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జనార్ధన్. కోట రుక్మాజి. చిలీవరి రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెంకటాపురం జూలై 07 ( విజన్ ఆంధ్ర) : ములుగు జిల్లా ,వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ ఆద్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు .అనంతరం , ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుదు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా యాసం రమేష్ మాదిగ..

మాట్లాడుతూ... పేద చిన్నారి గుండె చప్పుడు వినిపించనీ పాలకులకు ఉద్యమ స్వరంతో వినిపించిన ప్రజా నాయకుడు మన మంద కృష్ణ మాదిగ అని,గుండె ఆపరేషన్ కోసం తల్లితండ్రులు పడిన ఆవేదనను చూసి సమాజ సమస్యగా మలిచిన ప్రజా నాయకుడు , ఎందరో చిన్నారుల జీవితాలలో వెలుగులు నింపిన మానవతా మూర్తి ,చిన్న



పిల్లల కు గుండె ఆపరేషన్ చేయించాలని సాగిన ఆ నిరంతర ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే లిఆరోగ్య శ్రీ సేవలులి ప్రజలకు మరింత చేరువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళనరేంద్ర మాదిగ. సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ. సీనియర్ నాయకులు యాసం మహేష్ మాదిగ. కోగిల మల్లికార్జున్ చెన్నం గౌతం మాదిగ. చిట్యాల సాగర్ మాదిగ. తిప్పనపల్లి వెంకటేష్ మాదిగ. చెన్నం శివ మాదిగ. వేల్పుల వెంకటేష్ మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి, జూలై 7 విజన్ ఆంధ్ర : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత జన్మదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి కాంట చౌరస్తాలో అమ్మ ఒడి ఎన్‌జీఓ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి సహకారంతో అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధన కోసం మంద కృష్ణ మాదిగ చేసిన సేవలు, ఉద్యమాలను కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ లింగంపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లారపు చిన్న రాజం, ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్, గౌరవ అధ్యక్షుడు గద్దల ధర్మేందర్‌తో పాటు ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు .

## సీజన్ వ్యాధుల పట్ల సిబంది అప్రమత్తంగా ఉండాలి

### - వికారాబాద్ జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్

దోమ జూన్ 07,(విజన్ ఆంధ్ర): ప్రతి గ్రామంలో విధిగా హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బిపి, షుగర్ పేషెంట్లను గుర్తించి వారికి అవసరమైన మందులను అందించాలని, వికారాబాద్ జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ అన్నారు. మంగళ వారం నాడు దోమ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించే ఆశా డే మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విధిగా హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహించా లని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బిపి, షుగర్ పేషెంట్లను గుర్తించి వారికి అవసరమైన మందులను అందించాలని హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రతి గ్రామంలో 14 సంవత్సరాలు నిండిన పిల్లలకు 100% అయ్యే విధంగా కృషి చేయాలని,వ్యాధి నిరోధక టీకాలు 100% అయ్యేవిధంగా, ప్రతి



గ్రామంలో టీబీ పేషెంట్లను, లెప్రసీ పేషంట్లను గుర్తించి వారికి వైద్యాధికారి సహాయంతో మందులు అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 10 కి తగ్గకుండా కాన్పులు జరిగే విధంగా చూడాలని సూచించారు. రాబోయే నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని ఆదేశించారు..అందరూ సమయపాలన పాటించి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన ఆదేశించారు.

## బాల్కొండలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ పై ముఖ్యమంత్రికి ఫిర్యాదు

బాల్కొండ విజన్ ఆంధ్ర(ఆర్.సి) జులై 07 :- తెలంగాణ ప్రభుత్వశీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటన చేసారని బాల్కొండ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాకుండ ఏమాత్రం సౌకర్యాలు లేని కూ గ్రామంలో

ఏర్పాటు చేస్తే ప్రభుత్వనీకి చెడ్డ పేరు వస్తుందని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ సోమ వారం రోజు రాష్ట్ర ముఖ్య మంత్రికి పంపిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేసారు. ఇది ఇలా ఉండగా

నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రశీ జాతీయ రహదారి ఆనుకొని

ముప్కాల్, రేంజర్ల, మోర్తాడ్ కమ్మర్పల్లి ఏరుగట్ల మండలాలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయి.

బాల్కొండ లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెడితే బాల్కొండ నియోజకవర్గ విద్యార్థులకు మేలు జరుగు తుందని బాల్కొండను కాకుండ గోన్ గొప్పుల లో పెట్టడం వలన ప్రాంత విద్యార్థులు అక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదని విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు.

బాల్కొండ జిల్లా పరీషాద్ ఉన్నత పాఠశాల లో తెలుగు, ఇంగ్లీష్ ఉర్దూ మీడియం విద్యార్థిని విద్యార్థుల సంఖ్య (340)

ఉపాధ్యాయుల సంఖ్య (22),

గదుల సంఖ్య (20)పైనే ఉన్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పడమటి వైపు నకాష్ గల్లీ లోని ఉన్న ప్రభుత్వ భూములని పూర్వపు ఇన్చార్జ్ తహసిల్దార్ వినోద్ కుమార్ ప్రభుత్వ సర్వేయర్ తో పాటు పూర్వపు వి.డి.సి సభ్యులు కలిసి తేదీ 16 -12-2022 మరియు 17-12-2022 రోజుల్లో నకాష్ గల్లీ లోని గుట్టలను ఆనుకొని ఓపెన్ ల్యాండ్ అశీతయు ప్రభుత్వ భూములని సర్వే చేసి ప్రభుత్వ భూములను గుర్తించారు. ఇదే విషయాన్ని బాల్కొండ తహసీల్దార్ గారు సర్వే నెం1370,71,72,73,74,

75, 1376, భూములని జిల్లా కలెక్టర్ గారికి లేఖ నేం. బి /506/ 2022,తేదీ 23-12-2022,

రిపోర్టు రూపంలో అంద జేయగ పూర్వపు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఐ. ఏ. ఎస్, గారు పై సర్వే నంబర్ల భూములన్నియు 1958-61 చేస్లా, పహాణి గ గుర్తిస్తూ ప్రభుత్వ భూములని ఉత్తర్వులను జరిచేశారు. ఈ విషయం బాల్కొండ ప్రజలందరికి తెలిసిందే. ఈ భూమితో కలిపి దాదాపు 8:30 ఎకరాలు అవుతుందని,బాల్కొండ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకై స్థానిక ఏం. ఎల్. ఏ తో పాటు బాల్కొండ కాంగ్రెస్ వైఖరి ఏమోటో బాల్కొండ నియోజక ప్రజానికానికి తెలపాలని వారు డిమాండ్ చేసారు.

అనువుగా ఉన్న ప్రభుత్వ భూములు

రాష్ట్ర ప్రభుత్వం మరో విద్యా సంస్థ అయిన "ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు" రాష్ట్రంలోని అన్ని నియోజక కేంద్రాల్లో పెట్టాలని ప్రభుత్వ ఉత్తర్వ్యులు ఉన్నాయని పై ప్రభుత్వ ఉత్తర్వ్యుల ప్రకారం బాల్కొండ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఇప్పుడు ఉన్న మోడల్ స్కూల్ ప్రక్కన గల ముక్కిడి ఫకీర్, బోదపల్లి గుట్టలతో కలిపి వందల ఏకరాల ప్రభుత్వ భూమి ఉంది. గుట్టల్ని జే. సి. బి. లతో చదును చేసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి గుర్తింపు ఇచ్చినట్లు ఉంటుందని ఈ ప్రాంత ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారని అయన విజ్ఞాపన పత్రంలో కోరారు.

# పాములపర్తిలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**- ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట, గ్రామ దేవతల పండుగలు**

**- భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మురికి శ్యామ్ సుందర్ రావు అరుణ దంపతులు**

గజ్వేల్, 07 జులై 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవం, గ్రామదేవతల పండుగలు నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మురికి శ్యామ్ సుందర్ రావు – అరుణ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామదేవతలకు పండుగలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి దేవ దేవుళ్ళ అనుగ్రహం ఉంటుందని, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం మురికి శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొన్నదని కులమతాలకు అతీతంగా బొడ్రాయి ప్రతిష్ట గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం సంతోషంగా ఉందని, అందులో భాగంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో మాకు అన్నదాన కార్యక్రమం చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని, ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యులు నాయకులు, తండా శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, బాలకృష్ణ గౌడ్, ఇంద్ర గౌడ్, ప్రతిష్ట మహోత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి జన్మదిన సందర్భంగా

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విజన్ ఆంధ్ర :సదాశివపేట: మంగళవారం సదాశివపేట మండలంలోని వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు జగ్గారెడ్డి జన్మదినం సందర్భంగా చిన్నారులకు టీజీఆర్ అభిమాని మామిడి రాజు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శుభకార్యాలు, వేడుకల పేరిట డబ్బు వృథా చేయకుండా పేద పిల్లలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,మామిడి రాజు సంగమేశ్వర్ ,రమేష్ ,సిద్దు , భానుతేజ,ఫణిందర్, నాయికోటి విశ్వనాథ్ పాల్గొన్నారు.

# కుకునూరు పల్లి లో ఘనంగాఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



కుకునూరుపల్లి, జులై 07,విజన్ ఆంధ్ర :ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చినరాజు గారి కిషన్ మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా వర్గీకరణ ఫలాలను అందరూ అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లొట్టల రాజనర్సు, బీజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చినరాజు గారి మధు, చినరాజు గారి మల్లేశం మల్కి నర్సయ్య, బక్కని యాదగిరి, గంగి రాజయ్య, చిన్నోళ్ల మల్లేశం, చింతకింది భాస్కర్, మలగల ముత్యం, చిన్న రాజు గారి శంకర్, బాలరాజు, మలగల మల్లేశం, బక్కని కరుణాకర్, దబ్బెట నర్సింలు, ఆగమల్ల కనకయ్య, మల్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో సర్ మేళాలను ప్రతిరోజు నిర్వహించాలి: శంకర్‌పల్లి తహసిల్దార్ సురేందర్

శంకర్‌పల్లి; జులై 07 (విజన్ ఆంధ్ర): గ్రామ స్థాయిలో సర్ మేళాలను ప్రతిరోజు నిర్వహించాలని శంకర్‌పల్లి తహసిల్దార్ సురేందర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు బిఎల్ఓ సూపర్వైజర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అందుబాటులో ఉన్న అన్ని శాఖలకు చెందిన సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది ఈ మేళాలలో పాల్గొని సర్ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ప్రజలలో గరిష్ట అవగాహన కల్పించి అర్హులైన ఓటర్లందరికి క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కొనసాగుతున్న ప్రత్యేక సాంద్ర పునర్విచారణ సర్ కార్యకలాపాలకు ముద్రణ, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు.

# భద్రాచలం ఐ టి డి ఏ కు కూతవేటు దూరంలో ఉన్న అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గిరిజన గ్రామాలు

బూర్గంపాడు మండల ప్రతినిధి జులై 7 టవిజన్ ఆంధ్ర ) మా గోడు తీర్చండి మహాప్రభో అంటూ ఐటీడీఏ పి ఓ కు వినతి పత్రాలు అందించిన ఆ రెండు గ్రామాల ఆదివాసీ గిరిజనులు.

కరెంటు, మంచినీటి పైపులైను, ప్రాథమిక పాఠశాల, గ్రావెల్ రోడ్డు, మినీ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలని కోరుకుంటున్న ఆ రెండు గిరిజన గ్రామాల ఆదివాసీలు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతంలో ప్రాథమిక చదువులే అందరిని ద్రాక్షగా మారిన ఆ రెండు గ్రామాల 100 మంది విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మరియు మోతె పట్టినగర్ పంచాయతీలలో గల శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.

శ్రీరాంపురం ఎస్టి కాలనీ నుంచి చింతకుంట గ్రామానికి గ్రావెల్ రోడ్డు లేక అక్కడి గిరిజనలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కేవలం 650 మీటర్లు మాత్రమే ఉన్న ఈ దూరాన్ని గ్రావెల్ రోడ్డువేసి వారి సమస్యను దూరం చేయాలని వేడుకుంటున్న గిరిజనులు.



శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట ఈ రెండు గిరిజన గ్రామాలలో సుమారు 100 మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు నోచుకోలేని పరిస్థితులో ఉన్నారని.. చింతిస్తున్న తల్లిదండ్రులు... ఆ రెండు గ్రామాలకు ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ఆ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని ఐటిడిఏ పి ఓ కు వినతిపత్రం అందజేశారు.

అసలే అటవీ ప్రాంతం కరెంటు లేక వైద్య సదుపాయం లేక బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్న ఈ గిరిజనుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది... కరెంటు లేక, సోలార్ లైట్లు వెలగక, వీధి దీపాలు లేకపోవడంతో సాయంత్రం ఆరు దాటితే ఎక్కడ నుంచి ఏ పామో, కీటకమో వచ్చి కాటేస్తే కనీస వైద్య సదుపాయం కూడా లేని పరిస్థితి... ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయం అందక రోడ్డు సదుపాయం లేక డోలీల ద్వారా తీసుకొచ్చే సమయంలో ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఉన్నాయి..

ఇటీవల కాలంలో పీఎం పథకం కింద ఎంపీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు మరియు డి ఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాలకు కరెంటు లైన్లు ఇవ్వడానికి 20 లో పనులు ప్రారంభించి శంకుస్థాపన చేసిన విషయం అందరికీ తెలిసిందే.. కానీ ఆ పనిని అర్ధాంతరంగా నిలిపివేసి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారంటూ చెప్పి పూర్తిగా నిలిపివేశారు.

భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ గారు చొరవ తీసుకొని అర్ధాంతరంగా నిలిచిపోయిన కరెంటు లైన్ మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆ రెండు గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు.

ఆ రెండు గ్రామాలలో సరైన త్రాగునీరు దొరకక బోరింగ్ ల ద్వారా వచ్చే సుద్ద నీరు తాగి రోగాల బారిన పడుతున్న పసిపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణులు.. సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్ వేసి మంచినీరు అందించి అక్కడి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతారని చేతులెత్తి మొక్కుతున్న రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు.

భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని ఈ రెండు గ్రామాలు ఆ కార్యాలయానికి పూతవేటు దూరంలో ఉండి కూడా సరైన సదుపాయాలు లేక విద్యా,వైద్యం త్రాగునీరు మొదలగు ప్రాథమిక అంశాలే అందక అక్కడి గిరిజనులకు శాపంగా మారిన బతుకులు ఎన్నటికీ మారుతాయో అంటూ ఆవేదన చెందుతున్నారు. ఐటీడీఏ పీవో మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వారి సమస్యలను తీర్చాలని కోరుకుంటున్న శ్రీరాంపురం ఎస్టి కాలనీ మరియు చింతకుంట ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు.

# కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం



దౌల్తాబాద్, జూలై 7 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతనంగా ప్రకటించిన పార్టీ పదవుల నేపథ్యంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన జనగామ మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గణేష్ పంచమిలను మాచిన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేస్తానని అన్నారు. కార్యకర్తలందరినీ కలుపుకొని పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్, సాయి సత్తయ్యతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు.

# ఎంఆర్పీఎస్ 32వ వార్షికోత్సవం ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు...

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ఫలితమే నేటి సామాజిక న్యాయం: చాట్ల రాజేష్...

చింతకాని, జూలై 7 (విజన్ ఆంధ్ర): మండలంలోని నాగిలిగొండ గ్రామంలో ఎంఆర్పీఎస్ 32వ వార్షికోత్సవం సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడు చాట్ల అనిల్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేపట్టి ఉద్యమ స్ఫూర్తిని చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతకాని మండల ఎంఆర్పీఎస్ అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉ ద్యమం నేడు ఫలితాలను అందుకుంటోందని అన్నారు. ఉద్యమం కోసం అనేక మంది నాయకులు, కార్యకర్తలు కేసులు, ఇబ్బందులు, నిర్బంధాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2 కేటగిరీ కింద 9 శాతం వర్గీకరణ అమలు దిశగా ముందడుగు పడటం ఉద్యమ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. సమాజంలో సామాజిక న్యాయం పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు



ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం వల్లే సామాజిక హక్కుల సాధన సాధ్యమైందని, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు, ఉద్యమ కార్యకర్తల సహకారంతో ఈ విజయాలుసాధ్యమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో చాట్ల బాబు, చాట్ల భగవాన్, చాట్ల సురేష్, మోదుగ మల్లేష్, బండారు నవీన్, చాట్ల నాగేశ్వరావు, చాట్ల నాగరాజు, చాట్ల చంద్రం, చాట్ల రాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ చాట్ల శ్యామల, కొమ్ము రమణ, కనకపూడి యశోద, తుంగ భారతమ్మతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు ఎక్కడ...?

## -ఎమ్మెల్యే గారు రోడ్ల మరమ్మత్తు పనులు ఎప్పుడు చేపడతారు...!

## -భద్రాద్రి ఇసుక లారీలను అడ్డుకుంటాం

## సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ

వెంకటాపురం జూలై 07 (విజన్ ఆంధ్ర): భద్రాచలం నుండి వెంకటాపురం వరకు గుంతల మయమైన ప్రధాన రహదారి నిర్మాణం కొరకు నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఆ నిధులతో ఎప్పుడు మరమ్మత్తులు ప్రారంభిస్తారు సెలవెయ్యాలని ములుగు జిల్లా సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ఎద్దేవా చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఆలుబాకలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్ల నుండి వెంకటాపురం వరకు ప్రధాన రహదారి ఇసుక లారీల రవాణా వల్ల భారీ గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. గత ఏడాది రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని సిపిఐ (ఎం ) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు చేపట్టామని గుర్తు చేశారు. సమయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించినట్లు ప్రకటన ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఆ నిధులతో రోడ్ల మరమ్మత్తులు ఎప్పుడు ప్రారంభిస్తారు తెలపాలన్నారు. చర్ల నుండి వెంకటాపురం వరకు 45 కిలోమీటర్ల ప్రయాణం ప్రయాణికులకు శాపంగా మారిందన్నారు. ఇసుక లారీల వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఆ గుంతల్లో వర్షపు నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. 45 కిలోమీటర్ల ప్రయాణానికి గంటల సమయం పడుతుందని వాహనదారులు ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. గతంలో భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన ఇసక లారీలు వెంకటాపురం మీదుగా ప్రయాణిస్తే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. కానీ ఇప్పుడు అదే ఎమ్మెల్యే భద్రాద్రి లారీలను వెంకటాపురం మీదుగా వెళ్లేలా చేయడంలో ఆంతర్యం ఏమిటో అని ప్రశ్నించారు. భద్రాది నుండి ఇసుక లారీలు వెంకటాపురం మీదుగా వస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రధాన రహదారిపై వేలాది సంఖ్యలో ఇసుక లారీలు నిలుపుదల చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇసుక లారీలను నిలుపుదల చేయడంతో పాటు, గుంతల మాయమైన ప్రధాన రహదారిని మరమ్మతులు చేయకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు, కట్ల నరసింహాచారి నాయకులు వీర వేణి, దేవమని, కృష్ణ, రాంబాబు, ఇర్పా శీను, కాపుల వెంకటేశ్వర్లు ,ఆది నారాయణ, కుమ్మరి శీను, రౌతు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ లో పలుషాపులపై ప్లాస్టిక్ రైడింగ్, పలు దుకాణాలకు జరిమానా

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జులై 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ ఆదేశాల మేరకు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం ఆధ్వర్యంలో పట్టణంలోని పలుషాపులపై ప్లాస్టిక్ రైడింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజస్థాన్ ఆశా పూరి స్వీట్ హౌస్ వేయి రూపాయలు,ఆర్ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఐదు వందలు, ఎస్ఎల్వి బెంగళూరు బేకరీ వేయి రూపాయలు,రాందేవ్ జనరల్ స్టోర్స్ వేయి రూపాయలు,మైసూర్ బేకరీ పదిహేను వందలు,హనుమాన్ జనరల్ స్టోర్స్ వేయి రూపాయలు,జరిమానా విధించడం జరిగిందన్నారు. పట్టణంలో ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మవద్దని పర్యావరణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్,జవాన్ శ్రీకాంత్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కుల్కచర్ల, జులై, 07(విజన్ ఆంధ్ర): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సురక్షమిత్ర, సైబర్ భద్రతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఓటీపీలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అప్రటిత ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ ఏటీఎం ఫిన్ లు, ఫాస్ వర్డు నంబర్లు తెలియని వ్యక్తులకు చెప్పరాదన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే 1930 నెంబరుకు ఫోన్ చేసి వెంటనే సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం ద్వారా సరైన సమయంలో ఆన్ లైన్ మోసాల బారినపడకుండా ఉండవచ్చునని తెలియజేశారు.

## దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమికి సన్మానం

దౌల్తాబాద్, జూలై 7 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన నాయకులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నారెడ్డిగారి సంపత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవల దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన జనగామ మల్లారెడ్డి, సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గణేష్ పంచమికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకత్వాన్ని అధిష్ఠానం గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని అన్నారు. జనగామ మల్లారెడ్డి, గణేష్ పంచమి తమ పదవులకు న్యాయం చేస్తూ గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం జనగామ మల్లారెడ్డి, పడాల రాములు,గణేష్ పంచమి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా నాయకత్వం సూచనల మేరకు ప్రతి కార్యకర్తను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# రూ.10.90 కోట్లతో దూలపల్లి - జీడిమెట్ల రహదారి అభివృద్ధికి శ్రీకారం

కుత్బుల్లాపూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం దూలపల్లి గ్రామం నుంచి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే సుమారు రెండు కిలోమీటర్ల రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. నాలుగు నెలల క్రితం స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పూర్తిగా దెబ్బతిన్న ఈ రహదారిని శ్రీశైలం గౌడ్ స్వయంగా పరిశీలించారు. అనంతరం రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత అధికారులతో పాటు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. సంబంధిత శాఖల అధికారులకు, మంత్రులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసి నిరంతరం అనుసరణ చేపట్టారు. ఆయన కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.90 కోట్లతో రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేసింది. టెండర్ ప్రక్రియ పూర్తికావడంతో మంగళవారం పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, గత పదేళ్లలో ఈ రహదారి అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. రహదారి దెబ్బతినడంతో ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురయ్యారని పేర్కొన్నారు. ఇకపై పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ రహదారి పూర్తయితే దూలపల్లి గ్రామ ప్రజలతో పాటు జీడిమెట్ల పారిశ్రామిక వాడకు



నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, వాహనదారులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. రహదారి నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, గతంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా (ఐఏఎస్), ప్రస్తుత సంబంధిత కమిషనర్ స్వజన (ఐఏఎస్)లకు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జీడిమెట్ల పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, భాస్కర్ గౌడ్, మోహన్ రావు, కావలి గోపాల్, నాగేశ్వరరావు, రంగారావు, చాంద్ పాషా, మల్లేష్, వెంకటేశ్, అశోక్, సుదర్శన్ రెడ్డి, నవీన్, ఉపేందర్ రెడ్డి, ఖదీర్, అయ్యప్ప కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన – సర్పంచ్ పండరి

మెదక్ / రేగోడ్ జూలై 07(విజన్ ఆంధ్ర ): అందోల్ నియోజకవర్గం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం కొండాపూర్ గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ద్వారా 5 లక్షల రూపాయల సీసీ రోడ్డ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో కొండాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వినాయక్ రావు,వట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంజి సంగమేశ్వర్,ఫీల్డ్ అసిస్టెంట్ దశరథ్ నాయక్,నాయకులు దశరథం,భగవంతు,హన్మప్ప,వీరప్ప,యూవ నాయకులు చింటూ,బోయిని నర్సింలు,సుభాష్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలి: జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్

చేవెళ్ల, జూలై 07 (విజన్ ఆంధ్ర): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ అన్నారు. చేవెళ్ళ మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి 3వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ కరికె మీనాక్షిసత్యనారాయణ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని, అర్హులైన ప్రతి ఓటరుకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి వారి పేర్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పత్తి సత్యనారాయణ, చీర శ్రీనివాస్, సామ విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఆర్టీసి డిపో లో సిబ్బంది, ద్విచక్ర వాహనాలకు షెడ్లు కరువైన వైనం..

ఇల్లందు, జూలై 07 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు బస్సు డిపోలో ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు కనీసం వాహనాలకు కూడా షెడ్ లేదు.లక్షల విలువైన బస్సులు ఎండలో రంగు వెలిసిపోతున్నాయి, వర్షంలో తుప్పు పడుతున్నాయి.
ఇక తాగునీరు... ఎండలు 45 డిగ్రీలు దాటినా డిపోలో మంచినీటి సౌకర్యం కరువు. 'టార్గెట్ ఇస్తే చాలు, సిబ్బంది చచ్చినా మాకేంటి' అన్నట్టుగా అధికారుల వ్యవహారం ఉంది.ఇది డిపోనా లేక నిర్లక్ష్యానికి నిదర్శనమాజిల్లాఉన్నతాధికారులు వెంటనే స్పందించి సిబ్బందికి, వాహనాలకు షెడ్ ఏర్పాటు చేయాలనిసిబ్బందికోరుతున్నారు.""ఇది ఇల్లందు ఆర్టీసిడిపో.ఇక్కడ బస్సులకు షెడ్ లేదు,సిబ్బందికి మంచినీళ్లు లేవు,అధికారులకు మాత్రం టార్గెట్ గురించే టెన్షన్, లక్షల బస్సులు



ఎండలో, వర్షంలో. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మాత్రం రోడ్డున. ఇంత నిర్లక్ష్యం ఇంకే డిపోలో ఉందా? ఇప్పటికైనా రానున్న వర్షాకాలంలో వాహనాలు వర్షంలో తడవకుండా అధికారులు స్పందించి షెడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# విద్యుత్ రంగానికి వెన్నెముక ఆర్టిజన్ కార్మికులే

**-శాశ్వతీకరణ, ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలి**

**ఉపశీర్షికలు**

**-ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు**

**-ఏళ్ల తరబడి సేవలందిస్తున్నా శాశ్వతీకరణపై స్పష్టత కరువు**

**-సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్**

**-ఈపీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సహా సంక్షేమ పథకాలు అమలు చేయాలి**

**-ఖాళీ పోస్టుల్లో అనుభవజ్ఞులైన ఆర్టిజన్ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి**

**-సమస్యలపై మానవీయ దృక్పథంతో ప్రభుత్వం స్పందించాలని ఉద్యోగ సంఘాల పిలుపు**

కుత్బుల్లాపూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర); తెలంగాణ విద్యుత్ వ్యవస్థను




క్షేత్రస్థాయిలో నిలబెడుతున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వేలాది మంది ఆర్టిజన్ కార్మికులు నిరంతర విద్యుత్ సరఫరాకు వెన్నెముకగా నిలుస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, శాశ్వతీకరణ, వేతనాలు, సంక్షేమ సదుపాయాల విషయంలో ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడిన ప్రతిసారి రాత్రింబవళ్లు, ఎండా వానా తేడా లేకుండా విద్యుత్ లైన్ల మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టి ప్రజలకు సేవలు పునరుద్ధరించేది ఆర్టిజన్ కార్మికులేనని సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు నిరంతర విద్యుత్ అందిస్తున్నా, వారికి తగిన గుర్తింపు, రక్షణ, గౌరవం దక్కడం లేదని తెలిపారు. ఏళ్ల తరబడి సేవలందిస్తున్న కార్మికులను దశలవారీగా శాశ్వతీకరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈపీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, వైద్య సదుపాయాలు, కుటుంబ భద్రతతో పాటు అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, అర్హత, అనుభవం కలిగిన ఆర్టిజన్ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. విద్యుత్ రంగం మరింత బలోపేతం కావాలంటే క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశాయి.ఆర్టిజన్ కార్మికుల సమస్యలను మానవీయ దృక్పథంతో పరిశీలించి ఉద్యోగ భద్రత, శాశ్వతీకరణ, వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘాలు కోరాయి. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలందించడంలో తమ బాధ్యతను ఎప్పటికీ విస్మరించబోమని, అయితే తమ హక్కులు, భద్రత, గౌరవాన్ని కూడా పరిరక్షించాలని ఆర్టిజన్ కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





ఉరవకొండ జులై 7 ( విజన్ ఆంధ్ర ) : ఉరవకొండ నియోజక వర్గానికి సంబంధించి ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని జిల్లా నాయకులు రేగటి రామాంజినేయులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ సమావేశ భవనంలో ఎన్నుకొన్నారు. నియోజక వర్గం అధ్యక్షులు గా బీమప్ప, ప్రధాన కార్యదర్శి గా సుంకన్న లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల శ్రేయస్సు కోసం అను నిత్యం పోరాడుతూ పాత్రికేయుల హక్కులకోసం శ్రమిస్తామని తెలిపారు. ఈ కారుక్రమంలో సీనియర్ పాత్రికేయులు మలపాటి శ్రీనివాసులు బాలచంద్ర లతో పాటు నియోజక వర్గ విలేకరులు రంగస్వామి రాజు సల్మానరాజ్ వీరేష్ శివ రాజేష్ శ్యాంకిరణ్ మధుబాబు మోహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి..

**--మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి**

తాండూరు జులై 7 (విజన్ ఆంధ్ర) ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని..మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రతి ఇంటా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వార్డు నెంబర్లు 14, 15, 16, 17లో స్థానిక కౌన్సిలర్లు, మైప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ నీరజబాల్ రెడ్డి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# చోరీ బైక్‌లతో చక్కర్లు...

**- వరుస వాహన చోరీల నిందితుడు అరెస్ట్**

కుత్బుల్లాపూర్, జులై 7 (విజన్ ఆంధ్ర): వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని బాచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన రెండు యమహా ఆర్‌ఎక్స్-135 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లికి చెందిన లేట్ల ప్రవీణ్ (25), తండ్రి రాములు, ప్రస్తుతం ప్రగతినగర్ ఆర్‌కేజీ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. వాహన చోరీలకు పాల్పడుతున్నాడనే విశ్వసనీయ సమాచారంతో బాచుపల్లి క్రైమ్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు తేలింది. నిందితుడి వద్ద నుంచి క్రైమ్ నంబర్ 603/2026కు సంబంధించిన యమహా ఆర్‌ఎక్స్-135 (ఏపీ 02 ఎఫ్ 6793), క్రైమ్ నంబర్ 605/2026కు సంబంధించిన యమహా ఆర్‌ఎక్స్-135 (ఏపీ 01 ఎఫ్ 2675) వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గతంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 540/2026, దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1039/2025 కింద కూడా వాహన చోరీ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. వాహన చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చోరీ వాహనాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# బోధనలో నాణ్యతే లక్ష్యం..

**టీచర్లకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ**

**- సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్' కార్యక్రమం**

**-మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో 2,877 మంది ఉపాధ్యాయులకు దశలవారీగా శిక్షణ**

**-డీపీఎస్ నాచారం, జెడ్పీహెచ్ఎస్ నాగోల్, జెడ్పీహెచ్ఎస్ కూకట్‌పల్లి కేంద్రాల ఎంపిక**

**- జూలై 9 నుంచి తొలి విడత శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం**

**-జిల్లా, మండల స్థాయిల్లో రెండు విడతలుగా నిర్వహణ**

కుత్బుల్లాపూర్, జులై 7 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల అభ్యాస ఫలితాలను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ త్రూ ట్రాన్స్‌ఫార్మేటివ్ క్లాస్‌రూమ్ ప్రాక్టీసెస్' పేరుతో ప్రభుత్వ ఉపాధ్యాయులకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ మేరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని మొత్తం 2,877 మంది ఉపాధ్యాయులకు జిల్లా, మండల స్థాయిల్లో రెండు విడతలుగా శిక్షణ అందించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తొలి విడత శిక్షణ జులై 9 నుంచి ప్రారంభం కానుంది. శిక్షణ కోసం జిల్లాలోని డీపీఎస్ నాచారం, జెడ్పీహెచ్ఎస్ నాగోల్, జెడ్పీహెచ్ఎస్ కూకట్‌పల్లిలను కేంద్రాలుగా ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల్లో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులకు ఆధునిక బోధనా విధానాలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థి కేంద్రిత అభ్యాస పద్ధతులు, మూల్యాంకన విధానాలు తదితర అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను జులై 30 నాటికి పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ లక్ష్యంగా నిర్దేశించింది. ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల్లో నైపుణ్యాలు, అభ్యాస సామర్థ్యం పెరుగుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వెల్లడించారు.

# మెట్రో, ఢిల్లీ పర్యటనలపై రేవంత్ సర్కార్‌ను నిలదీసిన వివేకానంద గౌడ్

**- హైదరాబాద్ మెట్రోపై ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్**

**- రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో రద్దుపై తీవ్ర అభ్యంతరం**

**- ఢిల్లీ పర్యటనలతో రాష్ట్రానికి ప్రయోజనం లేదని విమర్శ**

**- 'ఈఎంఐ ముఖ్యమంత్రి' అంటూ రేవంత్ రెడ్డిపై ఎద్దేవా**

**- నగర అభివృద్ధి పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపణ**

**- మీడియాతో మాట్లాడిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్**

కుత్బుల్లాపూర్, జులై 7 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి హైదరాబాద్ మెట్రోను మడతపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర మంత్రితో మెట్రో రైలు అంశంపై చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ సమావేశంలో ఏం చర్చించారో ప్రజలకు వెల్లడించడం లేదని అన్నారు.



కేంద్రానికి ప్రేమలేఖలు రాస్తూ కాలం గడుపుతున్నారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆరోపించారు. మెట్రో రైలు విషయంలో నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాయదుర్గం నుంచి ఎయిర్‌పోర్టు వరకు ప్రతిపాదిత మెట్రో మార్గాన్ని రద్దు చేసేవారు కాదని వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 73 సార్లు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసినా, తెలంగాణకు తీసుకొచ్చింది మాత్రం శూన్యమేనని విమర్శించారు. అందుకే ఆయనను 'ఈఎంఐ ముఖ్యమంత్రి' అని ప్రజలు అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో హైదరాబాద్ నగర అభివృద్ధి పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని వివేకానంద గౌడ్ ఆరోపించారు.

# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలి మెట్టు

**-లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ**

**-దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**-పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే పిలుపు**

**-పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని కోటిరెడ్డి వ్యాఖ్య**



కుత్బుల్లాపూర్, జులై 7 (విజన్ ఆంధ్ర) :ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ ఆధ్వర్యంలో రూపొందించిన "మన పరిసరాలు -- మన శుభ్రత" గోడపత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి గోడపత్రికను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రమైన పరిసరాలే పునాది అని అన్నారు. మన ఇల్లు, వీధి, కాలనీని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా భావించకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, కాలనీల్లో చెత్త పేరుకుపోయినట్లు గమనిస్తే వెంటనే జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదే సమయంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ఇంటి పరిసరాలు, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ భువనేశ్వర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, సత్యనారాయణతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత చైతన్యం కల్పించాలనే లక్ష్యాన్ని నిర్వాహకులు వెల్లడించారు.



## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జనసేన కార్యకర్తను పరామర్శించిన ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి,విజన్ ఆంధ్ర జూలై 08: అనారోగ్యంతో మోతీనగర్‌లోని లీలా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అల్లాపూర్‌కు చెందిన జనసేన పార్టీ కార్యకర్త ప్రసాద్‌ను కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందుతున్న చికిత్స, వైద్య పరీక్షలు, మందులు, కోలుకునే ప్రక్రియపై వివరాలు తెలుసుకొని, అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ఆస్పత్రి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రసాద్‌తో కాసేపు మాట్లాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్ కూడా ప్రసాద్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు

మందమర్రి, జూలై 7 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని పులిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో మందకృష్ణ జన్మదిన వేడుకలను వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వి.హెచ్.పి.ఎస్ జాతీయ సమితి నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ,మండల అధ్యక్షుడు ఇందూరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు

కూకట్ పల్లి ,విజన్ ఆంధ్ర జూలై 08: భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఆదేశాల మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలతో కలిసి గోపాలనగర్, విశ్వాంబరి, శ్రీలా, శిల్పా ఎవెన్యూ, ఎస్ఎంఆర్ సిటీ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేరు నమోదు, మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వివరాలను సంబంధిత దరఖాస్తుల ద్వారా వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొంటూ, ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు,



# అవోపా మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు



కూకట్ పల్లి విజన్ ఆంధ్ర జూలై 08: పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది విద్యార్థులను ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మేడ్చల్ జిల్లా కమిటీ ఘనంగా సత్కరించింది. జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, కోలేటి దామోదర్, గండే సుధాకర్, కల్వ సుజాత, ఉప్పల వెంకటేష్, ఉప్పల శ్రీనివాస్, ఉప్పల శారద, నిలోఫర్ బాబూరావు, విశిత జ్యువెలర్స్ ఆనంద్, మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, పవన్ గుప్తా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.

ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావాన్ని అలవర్చుకోవాలని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గత పది రోజులుగా అహర్నిశలు శ్రమించిన జిల్లా కోర్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్, ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, ఆర్థిక కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్టా రవికుమార్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప, హైదరాబాద్ జోన్ నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, దాతలు, సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఇచ్చిన ఇళ్ల స్థలానికే ఎసరు..

## కబ్జాదారుల చేతిలో బాధితురాలి భూమి !

### పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం.. కేవలం నోటీసులకే పరిమితం!

చౌటకుర్,జూలై 07 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం న్యూ హన్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శివంపేట శివారులో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్ 24లోని ప్రభుత్వ భూమిపై కొందరు వ్యక్తులు యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడుతూ ఫెన్సింగ్‌లు,నిర్మాణాలకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. విషయం సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారని, ఆక్రమణలను అడ్డుకునే చర్యలు మాత్రం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల రక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సర్వే నంబర్ 24లోని భూమిపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలు నిజమైతే వెంటనే తొలగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నా ఇంటి స్థలాన్ని కబ్జా చేశారు :
– లస్కరి శాంతకుమారి బాధితురాలు

కులాంతర వివాహం చేసుకున్న తనకు 2008లో అప్పటి విద్యా శాఖ మంత్రి, ప్రస్తుత వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా శివంపేట శివారు సర్వేనెంబర్ 24 ప్రభుత్వ భూమిలో 0.3 మూడు సెంట్లు ఇచ్చారు. అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నప్పటికీ నా ఇంటి స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా వద్దే రాములు,దుర్గమ్మ ఇల్లు నిర్మించారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తే నోటీసులు ఇచ్చి సరి పెట్టారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి విముక్తి చేసి న్యాయం చేయాలన్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం :
నామాల కృష్ణ తహసీల్దార్ చౌటకూర్

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూమి కబ్జా చేయడం నేరం. కబ్జా చేసిన వ్యక్తులు ఎంతటి వారైన సరే వదిలే ప్రసక్తే లేదన్నారు. కబ్జా చేసిన వ్యక్తుల పై చట్టపరమైన శిక్షపడేలా చూస్తాం.

## మానయ్య కుటుంబానికి ఆర్థిక సాయం గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశం

చౌటకూర్ జూలై 07 (విజన్ ఆంధ్ర ):– మండలంలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మంబటి మానయ్య మరణించడంతో, గ్రామ సర్పంచ్ గొల్ల మల్లేశం వారి కుటుంబ సభ్యులకు రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు శివకుమార్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు అభిలాష్, ఉప సర్పంచ్ ప్రశాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మాతా శిశు మరణాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్, జూలై 07 :( విజన్ ఆంధ్ర ) జిల్లాలో ఎక్కడ కూడా మాతా శిశు మరణాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు, రక్తహీనత, హైరిస్క్ గర్భిణీ స్త్రీల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. గర్భం దాల్చిన ప్రతి ఒకరు ఆస్పత్రిలో తమ పేరు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వారికి గర్భం దాల్చిన నాటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య తలెత్తకుండా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రసవాల సందర్భంగా మరణాల సంఖ్యను తగ్గించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ ప్రసవాలు సంఖ్య పెరిగేలా ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా

ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ మాతా శిశు సంరక్షణ సేవలు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రసవానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేకించి హై రిస్క్ కేసుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, క్రమం తప్పకుండా వారికి ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రి ద్వారా మంచి సేవలు అందిస్తున్నారని, హై రిస్క్ కేసులను జీజీహెచ్ కు రెఫర్ చేయాలని అన్నారు. యుక్త వయసు రాకుండానే చిన్న వయసులో వివాహాలు చేయడం, మేనరికపు వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.

ఇదిలాఉండగా, ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఒక్కరూ ఈ నెల 24వ తేదీ లోపు ఎన్యూమరేషన్ ఫారంలు బీ.ఎల్.ఓ లకు అందించాలని వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. ఇదివరకు ఎస్ఐఆర్ అమలైన పశ్చిమ బెంగాల్ లో ఎన్యూమరేషన్ ఫారంలు అందించని పలువురి పాస్ పోర్టులు సైతం రెన్యూవల్ కాలేకపోయాయని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలు నింపి గడువు లోపు బీఎల్ఓ లకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవిత రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివశంకర్

కోదేరు (విజన్ ఆంధ్ర) జూలై 7 జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి. శివశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం కోదేరు మండలంలోని జనుంపల్లి, తీగలపల్లి, గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులను, ఉపాధ్యాయులను,మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతూనే, మరో పక్క ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా వాటిని ఎత్తేసేందుకు అర్రులు చాస్తున్నదని విమర్శించారు. దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఇప్పటికీ 80శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, పాఠశాలల ఎత్తివేత అంటే దళిత పేద వర్గాల పిల్లలను విద్యకు దూరం చేయడమేనని తెలిపారు. కోదేరు మండలంలోని జనుంపల్లి పాఠశాలలో రెగ్యులర్ స్కూల్ అసిస్టెంట్ లను నియమించాలని, అసంపూర్తిగా ఉన్న వంట గది నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, తరగతి గదుల్లో బ్లాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రీ ప్రైమరీ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే తీగలపల్లి గ్రామంలోని పాఠశాల భవనం, తాగు నీరు, మూత్రశాలల సమస్య తీవ్రంగా ఉందని వెంటనే ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శేఖర్, ఎల్లస్వామి, జానీ, జోగు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పట్టణం లోని ఎస్సీ కాలనీలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం

అయిజ: జులై 07 (విజన్ ఆంధ్ర పత్రిక) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ కేంద్రం లో నేడు గౌరవ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాను సారంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు ఐజ రాజు మాదిగ ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.

రాజు మాదిగ మాట్లాడుతూ.

ఎమ్మార్పీఎస్ ఎస్సి వర్గీకరణ సాధన కోసం ఏర్పడ్డది, లక్ష్య సాధన కోసం పాటు పడుతూనే అనేక సామాజిక ఉద్యమాలు చేసి, తెలుగు రాష్ట్రాలలో ప్రతి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితాన్ని అందించడమే కాకుండా,

ఎస్సీ వర్గీకరణ సాధించి పెట్టింది,.

కాబట్టి ప్రతీ మాదిగ బిడ్డా మంచి చదువులు చదివి, వర్గీకరణ ద్వారా



ఉద్యోగాలు పొంది మంచి భవిష్యత్తు కు ఎదగాలన్నారు.

అలాగే.మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ గారి పుట్టినరోజు ను పురస్కరించుకొని సీట్స్ పంచడం జరిగింది.

ఈ కార్యక్రమం లో లెనిన్ బాబు, వాబానగిరి రవి, గజ్జి దేవరాజు, వేమయ్య, ప్రసాద్, గుంతల దేవన్న, శివ, హనుమన్న (లడ్డు )నరేష్, ఆంజనేయులు, శేఖర్, ఆనంద రాజు,గ్రామ పెద్దలు,యువక

# మహర్ కులస్తుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, జూలై 7, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, మహర్ కుల సంఘం నాయకులు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బౌద్ధులకు సంబంధించిన పలు డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గౌతమ బుద్ధుని జన్మదినమైన బుద్ధ పౌర్ణమిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, వైశాఖ పౌర్ణమి రోజున బుద్ధ జయంతిని అధికారికంగా నిర్వహించాలని, అలాగే బౌద్ధ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మహర్ కులస్తుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# బాలామృతం కొత్త ప్లాంట్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 7 (విజన్ ఆంధ్ర): నాచారంలోని తెలంగాణ ఫుడ్స్ సంస్థలో ఏర్పాటు చేసిన నూతన బాలామృతం ఉత్పత్తి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం బాలామృతం తయారీ, ప్యాకింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో ఈ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గర్భిణుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభించిన కార్యక్రమం కాలక్రమేణా పరిశ్రమ స్థాయికి ఎదిగిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు ఆధునిక బాలామృతం ప్లాంట్‌ను ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు మహిళలు రాజకీయాల్లో తమ ప్రతిభను చాటుకున్నారని పేర్కొన్నారు. మహిళా సాధికారతే



ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు కోట్లకు పైగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుతో మంజూరు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్రంలోని కోట్లాది ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంత పేదల కోసం లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేసే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. అలాగే వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టును మహిళలకు అప్పగించామని వెల్లడించారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు బాలామృతం కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్న ఆయన, పేద విద్యార్థులు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్య, ఆరోగ్యంపై చేసే వ్యయాన్ని ప్రభుత్వం ఖర్చుగా కాకుండా భవిష్యత్తుపై పెట్టుబడిగా భావిస్తోందని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

# ఏఐసీసీ కార్యదర్శి డా.ఎస్ఏ.సంపత్ కుమార్ కృషి ఫలించింది

**- మల్లమ్మ కుంట రిజర్వాయర్ కు గ్రీన్ సిగ్నల్**

**- సిఎం.రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

అలంపూర్ జూలై 07 (విజన్ ఆంధ్ర) : అలంపూర్ నియోజకవర్గంలోని తుమ్మిళ్ళ లిఫ్ట్ క్రింద మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణం కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తానే స్వయంగా మన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే , అలంపూర్ ఆర్డీఎస్ నీటికి,తుమ్మిళ్ళ లిఫ్ట్ సాధనకు , రిజర్వాయర్ల నిర్మాణం నకు కృషి చేసిన మన ప్రియతమ నాయకులు డా.ఎస్.ఏ.సంపత్ కుమార్ కి సీఎం. స్వయంగా చరవాణిలో మల్లమ్మ కుంట నిర్మాణం కు ఫైలు అంత రెడీ అయ్యిందని, పనులు చేసుకోవచ్చు అని ,రైతులను ఒప్పించి, మెప్పించి భూసేకరణ కొరకు రైతులకు కావలసిన పరిహారాన్ని చెల్లించి త్వరగా పనులు మొదలు పెట్టండి అంటూ తెలిపారు.దానికి సంపత్ కుమార్ కళ్ళలో ఆనందభాష్పాలు రాలుపుతూ నా కోరిక నా ప్రజల కోరిక ఫలించిందనీ సీఎం కి ధన్యవాదాలు తెలియచేశారు.

ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి కి,అలంపూర్ ముద్దు బిడ్డ సంపత్ కుమార్ల చిత్రపటానికి పాలభీశేకం చేయడం జరిగింది.ఈ సందర్భములో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ ,కిసాన్ సెల్ అధ్యక్షులు ఏనముల నాగరాజు,డిసిసి ఉపాధ్యక్షుడు, ఎల్ రెడ్డి,రాజోలి మండల అధ్యక్షుడు దస్తగిరి గార్లు మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి కి,మా సంపత్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణ విషయములో రైతులను అన్ని విధాలుగా ఆదూకుంటుందని,రైతులకు తగిన సహాయం అందిస్తుందని అన్నారు.కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో తుప్పు పట్టిన పైపులను వేసి ప్రజలను మోసగించి ఇచ్చిన హామీలను సైతం తుంగలో తొక్కి , అధికారంలో కి వచ్చి గెలిచి రిజర్వాయర్ల నిర్మాణం చేపడతామని హామీలు ఇచ్చి ప్రజల ఆశలపై నీళ్ళు చల్లి,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే పనిలో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణం కు సిగ్నలు ఫైలు అంత సిద్ధం చేస్తే,ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులు మేమోదో చేశాం అంటూ,రేపు ఇక్కడ వచ్చి ఏదో చేయాలని చూస్తున్నారు..సిగ్గు సరం ఉంటే మీరు ఏ మొహం పెట్టుకొని వస్తారని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం జరిగింది , మేము అధికారం లో ఉన్నపుడు చేయలేదు అని చెప్పుకోవడానికి ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవడానికి వారు వస్తున్నారని వారు తెలిపారు..ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

అచ్చంపేట జూలై 7 ( విజన్ ఆంధ్ర) : అచ్చంపేట పట్టణంలో పబ్లిక్ క్లబ్ మరియు శ్రీ మహాలక్ష్మి మార్క్స్ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా అందుబాటులో కంటి వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికి నువ్వు ఉచిత కంటి ఆపరేషన్లు కూడా నిర్వహించబడతాయని అన్నారు ఈ అవకాశాన్ని అచ్చంపేట పట్టణ ప్రజలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు పబ్లిక్ క్లబ్ మరియు మహాలక్ష్మి మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటిన్యూజి శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం గోపాల్ రెడ్డి అంతటి మల్లేష్ గౌరీశంకర్ పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్ ప్రధాన కార్యదర్శి మన్ను పటేల్ కోశాధికారి పోకల ప్రవీణ్ వై శ్రీనివాసులు కటకం భాస్కర్ వెంకటేష్ ఆకుల శ్రీను ఆంజనేయులు రవి పట్టణ పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు

# సర్ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**




గోపాలపేట 07(విజన్ ఆంధ్ర): బిగోపాల్పేట మండల కేంద్రం సమీపంలోని మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సర్ (సమగ్ర ఓటరు జాబితా సవరణ) బిఎల్ ఏ ల అవగాహన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

వారు మాట్లాడుతూ గోపాల్పేట, ఏదుల, రేవల్లి మండలాల్లో సర్ నమోదు ప్రక్రియ ఆశించిన స్థాయిలో జరగడం లేదని, ప్రతి బి ఎల్ ఏ లు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు.

ప్రతిపక్ష పార్టీలు కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నాయని, అధికార పార్టీలో ఉంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు.సర్ నమోదు ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీరియస్‌గా ఉందని, కార్యక్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాల్సి వస్తుందని హెచ్చరించారు.

బి ఎల్ ఏ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ, బూత్ స్థాయి పదవుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మిగిలి ఉన్న 20 రోజుల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు.

ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నమోదు చేసే సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

కొన్ని ప్రాంతాల్లో ప్రతిపక్ష పార్టీలు దొంగ ఓట్ల నమోదుకు ప్రయత్నిస్తున్నాయనే సమాచారం ఉందని, అలాంటి అక్రమాలను అప్రమత్తంగా గుర్తించి అరికట్టాలని దీూాలకు, పార్టీ శ్రేణులకు సూచించారు.పారదర్శకమైన, నిష్పాక్షికమైన ఓటరు జాబితా రూపొందేలా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా పనిచేయాలని కోరారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, బి ఎల్ ఏలు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# హోటళ్ళను తనిఖీ చేసిన బాన్సువాడ పురపాలక సంఘం కమీషనర్...

**- వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆరోగ్యం తో చెలగాటం ఆడితే సహించేది లేదు.....**

**- నిల్వ ఉన్న తిను బండారాలను వెంట వెంటనే తొలగించి వంటశాలను శుభ్రపరచాలని ఆయన ఆదేశించారు......**

**- నిబంధనలను పాటించని హోటళ్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.......**




-- బాన్సువాడ జులై 7 (విజన్ ఆంధ్ర ). బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలో గల హోటళ్ళు రెస్టారెంట్ల ను మంగళవారం స్థానిక పురపాలక సంఘం బాన్సువాడ కమీషనర్ గోపు గంగాధర్ తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా రాబోవు వర్షాకాలన్ని దృష్టి లో పెట్టుకొని పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడే దిశగా హోటళ్ళలో నిల్వ ఉన్నటువంటి సామాగ్రి వారు వాడే తినుబండారాల ను తనిఖీ చేయడం జరిగినది. హోటళ్ళలో చాలా రోజుల నుండి నిల్వ ఉన్నటువంటి సామాగ్రిని వెంటనే తొలగించాలని హోటల్ యజమానుల కు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. కొన్ని హోటళ్ళలో శుభ్రత లేని కారణముగా వెంటనే శుభ్రం చేయించుకోవాలని లేని యెడల జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. శుభ్రత ప్రమాణాలు పాటించిన రెండు హోటళ్ళకు జరిమానాలు సైతం విదించడం జరిగినది. రాబోవు వర్షా కాలం దృష్ట్యా హోటళ్ళలో శుభ్రత పాటించాలని ప్రతీ రోజు హోటళ్ళను తనిఖీ చేయడం జరుగుతుందని శుభ్రత ప్రమాణాలు పాటించిన హోటళ్ళకు జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. హోటల్ యజమానుల కు శుభ్రత ప్రమాణాలపై పలు సూచనలు జారీ చేయడం జరిగినది. జారీ చేసిన సూచనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

# హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల లకు పెంచాలి

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా**



బాన్సువాడ జులై 7 (విజన్ ఆంధ్ర ). ఏ ఐటియుసి ఆధ్వర్యం లో మంగళవారం హాస్పిటల్ ముందు ధర్నా చేశారు. బాన్సువాడ ఏ ఎహెచ్అం డ్ ఎం సి హెచ్ ప్రభుత్వ హాస్పిటల్ ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ. హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల కు 26వేల. రూపాయలకు వేతనం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరానికి కార్మికులకు 23. సెలవులు ఇవ్వాలని, ఒక్క నెల జీతం బోనస్ గా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే మహిళా కార్మికులకు మెటర్నిటి సెలవులు ఇవ్వాలని ఆయన తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు డిమాండ్లతో కూడీనా విన తి పత్రాన్ని ఏహెచ్ఎంసిహెచ్ హాస్పిటల్ సూపరిండెంట్ విజయ్ భాస్కర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమం లో సురేఖ, సుశీల, జైల్ సింగ్, సంతోష్ గౌడ్, శంకర్, కళ్యాణి, సంగీత, రజియా బేగం, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో చంపి మహారాష్ట్రలో పాతిపెట్టి

## భర్తను చంపిన కసాయి భార్య మియాపూర్ లో బైటపడ్డ షాకింగ్ ఘటన

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువలు అసలు ఉన్నాయా .. అన్న అనుమానం కల్గుతుంది. ముఖ్యంగా భార్యభర్తలకు చెందిన ఘటనలు సమాజంలో అసలు వివాహ వ్యవస్థను ప్రశ్నార్థకంగా మార్చేశాయి. కొంత మంది భార్యభర్తలు దారుణాలకు పాల్పడిన మొత్తంగా పెళ్లి అంటేనే యువతీ, యువకులు జడుసుకుని పారిపోతున్నారు. కొన్ని చోట్ల భార్యలు తమ భర్తల్ని చంపుతుంటే, మరికొన్ని చోట్ల భార్తలు తమ భార్యల్ని సుపారీలు ఇచ్చి మరీ చంపిస్తున్నారు. హత్యలకు రకరకాల ప్లాన్ లు వేస్తున్నారు.

ముఖ్యంగా వివాహేతర సంబంధాలు, ఆర్థిక పర అంశాలతో ఈ ఘటనలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, హైదరాబాద్ లోని మియాపూర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ లోని మియాపూర్ లో ఒక మహిళ తన భర్త కన్పించడం లేదని గతేడాది పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు మహిళ ప్రవర్తనపై అనుమానంతో ఆమె కాల్ రికార్డులను పరిశీలించారు. సదరు మహిళ గతేడాది నుంచి అనేక మార్లు ఒకే నంబర్ కు కాల్ చేసి గంటల కొద్ది మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత ఆమెను అదుపులోకి తీసుకుని తమదైన స్టైల్ లో విచారించగా తన భర్తను ప్రియుడితో కలిసి చంపినట్లు మహిళ అంగీకరించింది. ప్రియుడితో కలిసి ఉన్న తమ వివాహేతర సంబంధానికి భర్త అడ్డ వస్తున్నాడని చంపినట్లు ఆమె చెప్పింది.ఆ తర్వాత శవాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లుచెప్పింది. దీంతో పోలీసులు శవాన్ని బైటకు తీసి రీపోస్ట్ మార్టంకు చర్యలు చేపట్టారు. ఈ ఘటన ప్రస్తుతం హైదరాబాద్ లో సంచలనంగా మారింది.

## ప్రజలే తన కుటుంబమని భావిం



ప్రజలే తన కుటుంబమని భావించి, వారి సంక్షేమమే పరమావధిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు కొనియాడారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని అన్నారు.

సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే సంకల్పంతో సాట్యురేషన్ స్థాయిలో ఆయన చేపట్టిన అనేక పథకాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని వైఎస్ జయంతి (8 జూలై) సందర్భాన్ని పురస్కరించుకుని ఒక సందేశంలో పేర్కొన్నారు.

ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర, ప్రజల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు, సేవా తపనకు చిరస్మరణీయ నిదర్శనం. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని చెప్పారు.

హైదరాబాద్ మెట్రో రైలు, అంతర్జాతీయ విమానాశ్రయం, పీవీఎన్ఆర్ ఫ్లైఓవర్ వంటి కీలక మౌలిక వసతుల అభివృద్ధికి వైఎస్ తీసుకున్న నిర్ణయాలు, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన విజన్, దూరదృష్టికి నిదర్శనాలని కొనియాడారు.

ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి

**-స్వచ్ఛందంగా పాల్గొని బీఎల్‌వోలు, బీఎల్ఏలకు సహకరించండి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**-ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ అందుబాటులో**

**-ఓటరు వివరాలపై పూర్తి సమాచారం అందించాలని సూచన**

పేట్ బషీరాబాద్, జూలై 7 (విజన్ ఆంధ్ర): కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు స్వచ్ఛందంగా పాల్గొని బీఎల్‌వోలు, బీఎల్ఏలకు సహకరించాలని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. 285వ డివిజన్ పద్మానగర్ ఫేజ్--2లో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన అధికారులతో పాటు బీఎల్‌వోలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ ప్రత్యేక పరిశీలన కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమగ్ర అవగాహనతో పనిచేస్తూ ప్రతి ఓటరుకు సరైన సమాచారం అందించాలని సూచించారు. 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని పరిశీలన జరుగుతున్నందున, అప్పటి ఓటరు వివరాలు, ప్రస్తుతం ఓటు నమోదు ఉన్న ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు బీఎల్‌వోలు, బీఎల్ఏలకు అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబితా సిద్ధమవుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచడం వల్ల ప్రజలు తమకు అనుకూలమైన విధానంలో వివరాలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సర్ పై స్పెషల్ డ్రైవ్

ముధోల్: 07జూలై:విజన్ ఆంధ్ర. ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జీఎం గార్డెన్ లో మంగళవారం ఓటర్ల జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణ (సర్-అ×=) ఫారాల నమోదు కార్యక్రమాన్ని ముధోల్ మున్నూరు కాపు టౌన్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఓటరు కు బీఎల్ఓ వద్ద తీసుకున్న ఫారాలు, ఆధార్ కార్డు, పాత ఓటర్ కార్డు, పాస్ సైజ్ ఫోటోల తో ఫారాలను నింపుకోవడానికి ఉత్సాహాన్ని కనబరిచారు. యువత స్వచ్ఛందంగా ప్రత్యేక కౌంటర్ల వద్ద సర్ ఫారాలను వివరంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా సుమారు 400పైగా ఫారాలను క్షుప్తంగా నమోదు చేశారు.సర్ శిబిరాన్ని తహసిల్దార్ శ్రీలత పరిశీలించి బిఎల్ఓలకు పలు సలహాలు సూచనలు అందజేసి మాట్లాడారు.ఓటు జాబితాలో ఓటు హక్కు కొనసాగాలంటే తప్పనిసరిగా సర్ పారాన్ని ఏలాంటి తప్పులు లేకుండా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటు జాబితాకు సర్ ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉందన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో దరఖాస్తు ఫారాలను నింపడం ఎంతోఅభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశా న్ని సద్వినియోగం కావాలన్నారు.

## తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు – మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం

మల్హర్, జూలై 7 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో తాడిచెర్ల లోని హనుమాన్ సెంటర్లో మాదిగ ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసారపు నరేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సమాజ శ్రేయస్సు కోరి పోరాడిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, సర్పంచ్ బండి స్వామి, సీనియర్ నాయకులు కేసారపు చంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు నారమళ్ళ నవీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు కవ్వంపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శి జంగం పోచయ్య, ఇందారపు శ్యామ్, వార్డు సభ్యులు ఇందారపు సారయ్య, కామ బాపు, మేనం రాకేష్, నారమళ్ళ ఎర్ర పోచం, బొంతల రమేష్ యాదవ్, మాచర్ల సురేష్ గౌడ్, బూడిద సదానందం, కేసారపు రాజయ్య, కొలుగూరి రాజేశం, కోడిపుంజుల ఓదెలు,లింగం శ్రీను, తిక్క వినయ్, ఇందారపు సిద్దు, సదయ్య, తోకల గణేష్, అరుణ్, బాలు. రాజు. సుదర్శన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షలతో వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, జూలై 7, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ షెడ్‌కు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలను సైతం ఉపయోగపడే వనరులుగా మార్చేందుకు అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ యంత్రాల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించి కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక వేస్ట్ ప్లాస్టిక్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను కేటాయించినట్లు వెల్లడించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ సయ్యద్ ఇక్బాల్ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ మరియు లక్కారం సర్పంచ్ రేణుక, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్ల పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

### హాజరు పట్టిక, మందుల నిల్వల పరిశీలన

మల్హర్, జూలై 7 విజన్ ఆంధ్ర : తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికతో పాటు ఓపీ రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సబ్ సెంటర్ల వారీగా ఎన్‌సీడీ రక్తపోటు, మధుమేహం తదితర అంటువ్యాధులు కానివి స్క్రీనింగ్ ప్రగతిని సమీక్షించారు. తక్కువ పనితీరు ఉన్న సబ్ సెంటర్ల సిబ్బంది తమ పర్ఫామెన్స్ పెంచుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేసి, ఆ వివరాలను వెంటనే ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వినయ్ భాస్కర్, ఎన్‌సీడీ విభాగపు బృందం, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.